ఉత్పత్తి మరువకు
పెంటజ్ మాల్
(బెల్లో నా లేకుండా)
1 జీవితము త్వరగా తగ్గించును.
2 వాడినతర్వాత గుండెలో మంట పోటువుండదు
3. క్రమంగా వాడినచో జబ్బు తిరిగిరాదు
ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు:
దాదా & కంపెనీ (ఆంధ్ర)
పోస్టు బాక్సు నెం 131
విజయవాడ - 1

Regd No M. 1118

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

సంపుటం 47 సంచిక 195

మంగళవారం 18-10-1960 XXX THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కుష్ఠు సమస్త మేహవ్యాధులకు
మొదటిసెలలోనే బాధకి కూడ 40% నివారణ గ్యారంటీ!!!
మాలెప్సిన్ అమోఘజౌషధం
వివరములకు:- గ్రంథేరఘురామ గుప్త, అమర జ్యోతి ప్రొడక్ట్స్, మార్కాపురము. - కర్నూలు జిల్లా.

నాగార్జునసాగర్ కాల్వల త్రవ్వకానికి మహారాష్ట్రం అభ్యంతరం

కృష్ణాజలాల తగాదా తేలేదాకా పనినిలిపివేయాలంటూ కొత్త పేచీ

విపరీత కోర్కెలకు తలఒగ్గరాదని ఆంధ్ర నిర్ణయం: ప్రాజెక్టుకుమరో 2 కోట్లు కేటాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 17; నాగార్జునసాగర్ ప్రాజెక్టుపనిలో కుడికాలవ త్రవ్వకము 55 వ మైలు దాకా జరిగినది గనుక కృష్ణానదీజలాల పంపకము తేలే వరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకాలవల త్రవ్వకము గూడా ఆపివేయాలని మహారాష్ట్ర ప్రభుత్వము ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరినదని తెలుస్తోంది.

అయితే ఈ బెదిరింపులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఎంతమాత్రం జంకక యథాప్రకారముగా పని మరుగునానే జరుపు నిశ్చయించింది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఆదిలో కేటాయించిన లోమ్మిదికోట్లుగాక రాష్ట్రప్రభుత్వము మరో రు 2 కోట్లు కేటాయించింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుపని చక్కగా జరుగుచున్నందుకు భారత ప్రధానమంత్రిగూడా ఎంతో ఆనందాన్ని ప్రకటించివున్నారు తమవంతు ఏదో కొత్తగా నిర్ణయిస్తేనేతప్ప శ్రీశైలం ప్రాజెక్టుగాని, పోచంపాడు ప్రాజెక్టుగాని ప్రారంభించర్నదని నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలవలపని ఆపాలని మహారాష్ట్ర ప్రభుత్వము కోరడముకన్న విపరీతము మరొకటి వుండదని ఆంధ్ర ప్రభుత్వం భావిస్తోంది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుతృతీయ ప్రణాళికలో ఈ రాష్ట్రానికి 280 కోట్లు కేటాయించినప్పుడు యీ ప్రాజెక్టుకు 45 కోట్లే కేటాయించారు. ఇప్పుడు మొత్తము కేటాయింపు 305 కోట్లకు పెరిగినది గనుక ఆదిలో అనుకున్న 50 కోట్లు నాగార్జునసాగర్‌కు రాగలవని ఆశించబడుతోంది.

కృష్ణానదిపై కడుతున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టునిర్మాణము ఆలస్యము అయితే ఆంధ్ర ప్రజానీకము ఎంతమాత్రము సహించదని ఈమధ్యనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాణరాజు ఢిల్లీలోస్పష్టముగా ప్రకటించివున్నారు ఆయా భాషాప్రాంతముల పద్ధుబాటులో జరుగవలసిన కేటాయింపుమార్పులకని చెప్పి అసలు 1951 వప్పందాన్ని మార్చడము సబబుకాదని పబ్లిక్ వర్క్సు మంత్రి గట్టిగా వాదించారు. అసలు నదీజలాలు కేటాయింపు చేయడానికి ప్రవాహం ఎల్లా వున్నదో పరిశీలించడానికి ఒక సాంకేతిక నిపుణుల సంఘాన్ని వెయ్యాలని వచ్చిన ప్రతిపాదననుకూడా పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూ సత్యనారాయణరాజు ఎదుర్కొని రాష్ట్ర మంత్రులు, ప్రజల, ప్రశంసల నందుకున్నారు. 1951 లో జరిగిన వప్పందాన్ని ఎందుకు మార్చరాదనే సందర్భములో ప్రభుత్వ దృక్పథాన్ని పబ్లిక్ వర్క్సు మంత్రి రెండు మూడు రోజులలో వివరిస్తూ ఒక ప్రకటన చేస్తారని తెలుస్తోంది.

భాయీసాబ్

"ఆ అమ్మాయిని చూడగానే నాకు నవ్వు వస్తుందిగాని అనవసరంగా అపార్థం చేసుకోకు; మా ఆఫీసులో పనిచేస్తున్నదిలే!"

మిడతలదండు పై రాబందుల దాడి

విజయనగరం ప్రాంతంలో పంటల నష్టం లేదట

(స్వకీయ విలేఖరి)

విజయనగరం, అక్టోబరు 17: మొన్న సాయంకాలం నాలుగు అయిదుగంటల మధ్య పశ్చిమదిశనుంచి తూర్పుదిశకు, తూర్పుదిశనుంచి పశ్చిమదిశకు రెండు దఫాలు మిడతలదండు విజయనగరం మీదుగా వెళ్లాయి. చివరకు నైరుతి దిక్కుగా వెళ్ళిపోయాయి.

ఇది బస్తీప్రాంతం కావడంవల్ల మిడతల దండు చాలాఎత్తుగా ఎగిరివెళ్లాయి ప్రజలు బిరిబిగా వీధులలోచేరి వానిని విచిత్రంగా చూశారు. ఈ తరంలో ఇలాజరగడం ఇదే ప్రథమం.

ఈ మిడతలను చూచి గద్దలు, రాబందులు వానిని పట్టుకొని తినడానికిగాను బిరిబిగాచేరాయి ఇలా మిడతలు - రాబందులు, గద్దలు మధ్యజరిగిన పోరాటాన్ని ప్రజల వింతగా చూశారు.

మొన్న ఉదయం కూడా చిన్న మిడతలదండు ఇక్కడనుంచి వెళ్ళింది.

ఈ మిడతలదండువల్ల విజయనగరం పరిసరాలలో పంటలు నష్టమైనట్టు వార్తలులేవు. (స్వ వి.)

పెద్దాపురం తాలూకాలో

కాకినాడ, అక్టోబరు 15: పెద్దాపురం తాలూకా జగ్గంపేటకు సమీపంలోని రాజావుడిదగ్గర మకాంవేసిన మిడతలదండును ఆ చుట్టుపట్ల గ్రామస్థులు వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు (ఎలూరు) శ్రీ బి. వెంకట్రామ్, జిల్లా వ్యవసాయ శాఖాధికారులు శ్రీయుతులు జి కామేశ్వరరావు, ఇ. ఎల్. నరసింహారావు, శ్రీ టి. వెంకట్రామారెడ్డి నాయకత్వాన డప్పులు మోయించి, బాకాలుపూదిలెల్లా చెరుచు చేశారు అప్పుడా మిడతలదండు అరగంటసేపు అక్కడే తిరిగి చివరకు శెంఖవరంవైపు వెళ్లాయి శిరిపురం, పైడిపాల, ములగపుడి, కొట్టాడ్రగ్రామాల మీదుగా కోటపందూరువద్ద విశాఖపట్టణం జిల్లాలో ప్రవేశించాయి వ్యవసాయాధికారులు వానిని నంబడించారు వీరు నరసిపట్నం తాలూకా ఉడిపూడి దగ్గరవున్న పెనగాం కొండ గుట్టలమీద దిగాయి. ఈ మిడతలదండువల్ల మాగాణి, మెట్టపంటలకు ఎలాంటి నష్టం సంభవించలేదని చెబుతున్నారు.

రూ 15 లక్షల ఖరీదుచేసే వజ్రాలు పోలీసుల వశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 17: గతరాత్రి విమానంలో వచ్చిన ఒక ప్రయాణికుని నుండి రూ 15 లక్షలకు పైగా విలువ చేసే వజ్రాలను ఢిల్లీ కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు

వివరాలు తెలియజేయటానికి కస్టమ్స్ అధికారులు అంగీకరించ లేదు కానీ, ఈ ప్రయాణికుడు ఒక విదేశీయుడని, అతను వజ్రాలను చాలా గాలా తెలివిగా దాచి పేకాడని మాత్రం తెలుస్తున్నది దాచి వేసిన వజ్రాలను పట్టుకోటానికి కస్టమ్స్ పోలీసులకు 6 గంటలుపట్టింది ప్రయాణికుని అరెస్టుచేశారు. దర్యాప్తు జరుగుతున్నది.

విద్యుత్ కర్మాగార కార్మికుల సమ్మె విరమణ

భోపాల్, అక్టోబర్ 15 భారీ విద్యుత్ కర్మాగార కార్మికులు శిక్షిణ పొందేవారు గురువారంనాడు హఠాత్తుగా ప్రారంభించిన సమ్మెను విరమించారు మొత్తం 2700 మందిలో 2500 మంది సమ్మెలో పాల్గొన్నారు.

ఆంధ్ర కాంగ్రెస్‌లో ఐకమత్య సాధనకు మార్గాన్వేషణ

ముఖ్యమంత్రితో ఐక్యసంఘటన చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 17:— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ పిడితల రంగారెడ్డి, మరికొందరు మంత్రులు ఇవాళ సమావేశమై ఇంతివరకు ఐకమత్య సాధనకు జరిగిన కృషిని సమీక్షించారు

ఆర్థికమంత్రి శ్రీ కోసు బ్రహ్మానంద రెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వల్లూరి బసవరాజు ఇవాళ రాత్రి ముఖ్యమంత్రిప్రభృతులతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులో ఐకమత్య సాధనకు తీసుకోవలసిన చర్యలనుగూర్చి సమాలోచనలు చేస్తారు

అనంతరము ఉభయవర్గాల నాయకులు కలిసి తమ సంపూర్ణ సహకారాన్ని శ్రీ పళ్లంరాజుగారు అధ్యక్షుపదవి స్వీకరించే పక్షములో ఇవ్వగలమని వాగ్దానము చేస్తామని అధికార వర్గానికి చెందిన నాయకులొకరు ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి నిన్ననే రాజీనామా ఇస్తూ శ్రీ నరోత్తమరెడ్డి కేంద్రానికి లేఖవ్రాశారని కొన్ని పత్రికలలో పడిన వార్తను శ్రీ నరోత్తమరెడ్డి సన్నిహితవర్గాలవారు ఖండించారు.

నరోత్తమరెడ్డి తరువాత అధ్యక్షులు ఎవరు అనేది నిర్ధారణ అయ్యాకే, ఆ అభ్యర్థి ముఖ్యమంత్రికి విశ్వాస పాత్రుడు, ఉభయ వర్గాలవారికి అనుకూలుడు అయినప్పుడే ప్రస్తుత అధ్యక్షులు రాజీనామా ఇచ్చే పరిస్థితి వస్తుందని అధికారవర్గానికి చెందిన నాయకులొకరు తెలియజేశారు.

సంగీతం సమైక్యతకు సహాయపడుతుందన్నారు దేశీయ వ్యవహారాల మంత్రి.

అధ్యక్షులుగా నరోత్తమరెడ్డినే ఉంచాలని పళ్లంరాజు విజ్ఞప్తి

కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి లేఖ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబరు 17: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకు ప్రస్తుతం అధ్యక్షులుగావున్న శ్రీ నూకల నరోత్తమరెడ్డినే, ఆయన పదవీకాలం పూర్తి అయ్యేవరకూ పదవిలో ఉంచే విషయం పరిశీలించవలసినదిగా, శ్రీ మల్లిపూడి పళ్లంరాజు అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులైన శ్రీ సంజీవరెడ్డిని అభ్యర్థిస్తూ లేఖ వ్రాసినట్లు కాంగ్రెస్ సన్నిహితవర్గాలదారా తెలిసింది.

ఎనిమిది మాసాలక్రితం ఏకగ్రీవంగా ఎన్నికైనవారు, యువకులు, విద్యావంతులు, ప్రజానురంజకము సంపాదించినవారు అయిన శ్రీ నరోత్తమరెడ్డి పదవినుంచి తప్పుకోవలసిన అపరాధమేమీ చేయలేదని, కాంగ్రెస్ అధ్యక్షులు ఈ సంగతిని ప్రశాంతమనస్కతతో పరిశీలించాలని ఈ లేఖలో కోరినట్లు తెలిసింది.

శ్రీ నరోత్తమరెడ్డిస్థానే ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షపదవిని స్వీకరించవలసిందిగా పళ్లంరాజును కోరిన విషయం పాఠకులకు విదితమే. ఆయన ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. రెండు వారాలు గడువుకోరుతూ ఈ లేఖ వ్రాశారు.

ఈజాబు ప్రతులను భారత ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ గోవింద వల్లభ్ పంత్, సామరస్యసాధనకు కృషి చేసిన శ్రీ ఢేబర్, శ్రీమతి ఇందిరా గాంధీ, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రభృతులకు పంపినట్లు తెలుస్తోంది

సంక్షిప్తమై వున్న ఆంధ్ర కాంగ్రెసు రాజకీయాలలో ఐకమత్యాన్ని సాధించడానికి కల్లోలము అంతం చేయడానికి తమని అధ్యక్షుపదవిని స్వీకరించమని తమపై అంత బృహత్తరభారాన్ని పెటడానికి ఉభయవర్గాలు సంసిద్ధమైనందుకు శ్రీ పళ్లంరాజు నాయకులకు, ముఖ్యముగా కాంగ్రెసు అధ్యక్షులకు అత్యంత కృతజ్ఞతను తెలియజేశారట. అయితే నలభైఏండ్ల తమ రాజకీయ అనుభవాన్ని పురస్కరించుకొని పరిశీలిస్తే శ్రీ నరోత్తమరెడ్డిని అధ్యక్షులుగా వారి పదవి పూర్తి అయ్యేవరకు కొనసాగించివ్వడమే శ్రేయస్కరమని తాముభావిస్తున్నట్లు ఆయన సూచించారట.

రెండువారాల వ్యవధికి విజ్ఞప్తి

చిరకాలము కాంగ్రెసు సంస్థ ఆధ్యక్షదయానికి తమ సర్వస్వ శక్తియుక్తులను ధారపోసిన తగుణములో బాధ్యతను స్వీకరించవలసిందిగా కాంగ్రెసు అధిష్ఠానవర్గము, ఏకమత్యి సాధన కోసము రాష్ట్రంలోని కాంగ్రెసు వారు లందరు తమను కోరుతున్నప్పుడు ఎతిత్యాగానికైనా తాము ఎన్నడు సంసిద్ధులమేనని వీరి పిలుపును తాము కాదనలేని మనగల స్థితిలో లేమని, అయితే ప్రస్తుతము తమ ఆరోగ్యస్థితి ఎంతమాత్రము తృప్తికరముగా లేనందున వెంటనే బాధ్యతను కాదు అని చెప్పగల స్థితిలో లేనందుకు విచారిస్తున్నామని, తాము వైద్యులను సంప్రదించేందుకు నిశ్చితముగా ఖరారుఅయిన నిర్ణయానికి వచ్చేటందుకు ఒక రెండువారాలు వ్యవధిని ఇప్పించవలెనని శ్రీ పళ్ళంరాజు తమ లేఖలో కోరారట

కాంగ్రెసు అధ్యక్షులు దయతోచేసిన సూచనను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పబ్లిక్ వర్క్సుమంత్రి తమకు తెలియజేశారని వారు తమ రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుపదవిని స్వీకరించవలసిందిగా పదే పదే తెలిపారని ఈ విషయమై వెంటనే తాము నిష్కర్షగా సమాధానము ఇవ్వలేకపోవడానికి తమఆరోగ్యప్రతిబంధమే కారణమని తెలిపారట ఈ లోపల ప్రస్తుత అధ్యక్షులు శ్రీ నరోత్తమరెడ్డి ఇంతవరకు సంస్థను బలపర్చడానికి చేసిన కృషి రీత్యాను, ప్రజలలో వారికిగల అనురాగము దృష్ట్యా సదు వారు అధ్యక్షులుగా వుండటమే శ్రేయస్కరమని తాము చెప్పే సూచనను పరిశీలించవలసిందిగా కోరారట.

రేపు ఇక్కడ జరిగే కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశంలో ఇష్టాగోష్ఠిగా సైనా శ్రీ ఢేబర్ ఆంధ్ర కాంగ్రెసు వర్గాలలో సామరస్య సాధనకు

(4 వ పేజీ చూడుడు)

ఈ సంవత్సరాంతంలోగా పేదలకు బంజర్ల పంపిణీ

ఉపముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు17. సాగులాయకు ప్రభుత్వ భూములన్నిటినీ భూమిలేనిరైతులకు ఏడాదిలోగా పంచివేయడానికి ఒక గట్టిప్రయత్నం త్వరలో ప్రారంభమవుతుందని ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి మొన్న సంగారెడ్డి వద్ద ఒక సభలో వెల్లడించారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ ఆర్. నరసింహారెడ్డి స్వాగతమిస్తూ మెదక్ జిల్లాను అభివృద్ధిలోకి తీసుకవడానికి ప్రభుత్వం తగుశ్రద్ధవహించటంలేదని చెప్పారు.

శ్రీ రంగారెడ్డి ఇలా ప్రసంగించారు

"సింగూరు ప్రాజక్టు అమలుచేసే విషయం ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచిస్తుంది తెలంగాణాలో వ్యవసాయ, తదితర అవసరాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసేందుకు వివిధ పథకాలు రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తుంది."

"రాజకీయ బాధితుల భూములు సమస్య త్వరగా పరిష్కరించటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయాన్ని కూడా పూర్తిగా వినియోగించుకోవాలి. ఆర్యసమాజ్ వారు ఇదివరలో సత్యాగ్రహం ప్రారంభించారు. అందులో జాల్గొన్న 10 వేల మందినీ రాజకీయ బాధితులుగా గుర్తించాలంటే అందుకు ప్రభుత్వం అంగీకరించదు. అలా వస్తకుంటె కమ్యూనిస్టు తదితర ప్రతిపక్షాలవారి వాదనలు కూడా ఆమోదించాల్సి వస్తుంది. సంస్థాన కాంగ్రెసు మహాసభ ఆశీస్సులపై జీవిస్తుకొన్ని అత్యాచారాలు ధరించినవారినే గుర్తించటం ప్రభుత్వోద్దేశం."

విద్యాలయాలా? ... ... వివాహాల విపణులా?

బికనీర్, అక్టోబర్ 16. "ఈకాలంలో చాలామంది తల్లిదండ్రులు తమతమ ఆడపిల్లలను "విద్యాలయాలు" అనే భావంతో కళాశాలలకు పంపించుటంలేదు చదువుల ఆకర్షణలతో వాళ్ళే మంచి భర్తలను సంపాదించుకుంటారనే ఉద్దేశంతోమాత్రమే పంపిస్తున్నారు" అని ఇక్కడి మహారాణి సుదర్శన్ మహిళాకళాశాల వార్షికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ విదేశీవ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ అన్నారు

విశ్వవిద్యాలయస్థాయివరకు ఉచితవిద్య బభిస్తున్న రాజస్థాన్ మాత్రం చాలా అదృష్టవంతమైనరాష్ట్రమని. ఇక్కడి మహిళలు విదేశాలలోని వైజ్ఞానిక, సాంకేతిక రంగాలలోవలె ముందంజవేసి, తమకూ, దేశానికికూడా కీర్తిప్రతిష్ఠలు తీసుకురావాలని శ్రీమతి మీనన్ కోరారు.

ప్రపంచ ఉద్రిక్తతకు తీవ్ర ఆందోళన

భారతదేశం నాయకత్వాన ఐక్యరాజ్యసమితిలో 15 రాజ్యాల తీర్మానం

శాంతిస్థాపనకై నిర్మాణాత్మకచర్యల ఆవశ్యకత

సమితికార్యాలయం, అక్టోబరు 17: ప్రపంచంలో ఉద్రిక్తత పెచ్చుపెరిగినందుకు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తూ, నాలుగు ఖండాలకు చెందిన 15 దేశాలు సమితి సమావేశంలో నిన్న ఒక తీర్మానాన్ని సమర్పించాయి. శాంతి స్థాపనకు దోహదం కలిగించగల నిర్మాణాత్మకమైన చర్యలను వెంటనే తీసుకోవాలని గూడా ఈ దేశాలు కోరాయి.

ఈ తీర్మానాన్ని తీసుకొని రావటంలో భారతదేశం నాయకత్వం వహించింది. భారత రక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ సర్వసభ్య సమావేశంలో రేపు ప్రసంగించేటప్పుడు ఈ ముసాయిదా తీర్మానాన్ని లాంఛనంగా ప్రవేశపెడతారు.

ఈ తీర్మానాన్ని రాజకీయ సంమాలకు వేటికీ సంపకుండా సర్వసభ్య సమావేశం చేతనే చర్చింపజేయాలని ఉపసాదకులు ఉద్దేశిస్తున్నారు

ఈ ముసాయిదాను, సర్వసభ్య సభలోని మొత్తం 99 మంది ప్రతినిధులకు పంపటం లోపం సమితి కార్యదర్శి సహాయోద్యోగి డాక్టర్ ఆండ్రూ కార్థియర్‌కు విన్న అందజేయటర జరిగింది.

భారతదేశంతోపాటు ఈతీర్మానాన్ని ప్రతిపాదిస్తున్న ఇతర దేశాలు: ఆస్ట్రియా, బొలీవియా, బర్మా, ఈక్వెడార్, ఫిన్‌లెండ్, ఘనా, ఇండోనీసియా, మెక్సికో, సవామా, ట్యునీషియా, సంయుక్త అరబ్ రిపబ్లిక్, వెనిజులా, యుగోస్లావియా.

ఈ కొత్తముసాయిదా బహుశా కొన్ని సవరణలతో పెద్ద మెజారిటితో - ఏకగ్రీవంగా కూడా - ఆమోదింపబడవచ్చునని పరిశీలకులు పేర్కొన్నారు.

అంతర్జాతీయ ఉద్రిక్తత పెచ్చరిల్లగల చర్యలు ఏవీ జరుపకుండా అన్ని దేశాలను కోరవలసినదిగా ఈ తీర్మానం సర్వసభ్యసభను కోరుతున్నది శాంతి సంరక్షణకు, ఆర్థిక సాంఘిక అభివృద్ధికి సమితి ఇంకా ఎక్కువ పటిష్ఠంగా చర్యలు తీసుకునేటట్లు సభ్యదేశాలన్నీ పూర్తిగా సహకరించాలనిగూడా ఈ తీర్మానం విజ్ఞప్తి చేస్తున్నది ప్రపంచ ప్రజల పురోభివృద్ధికి, శాంతి స్థాపనకు నిర్మాణాత్మకమైన చర్యలు వెంటనే తీసుకోవాలనీ, ఈ అశయాల సాఫల్య సిద్ధికి సభ్యదేశాలు శక్తికొలదీ కృషి చేయాలనీ గూడా ఈ ముసాయిదా తీర్మానం కోరుతున్నది.

శ్రీ నెహ్రూ ప్రతిపాదించిన పంచరాజ్య తీర్మానాన్ని గురించి ప్రస్తావించబడిన అభ్యంతరాలాంటివి మళ్లీ ఇప్పుడు బయలుదేరటానికి ఆస్కారం లేకుండా ఈ తీర్మానాన్ని రూపొందించారు

నాగార్జున సాగర్

ఈయేడు 11 కోట్ల ఖర్చు: ప్రాజెక్టుమండలి నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 17: నిన్న ఇక్కడ జరిగిన సమావేశములో వర్తమాన సంవత్సరం డామునకు రు 6½ కోట్లు కాలవలకు రు 4½ కోట్లు కేటాయించాలని నాగార్జునసాగర్ కంట్రోలు బోర్డు నిశ్చయించింది. ఈ సంవత్సరం బడ్జెటులో చూపించిన రు 10 కోటికు అదనముగా ఇంకో కోటిరూపాయలు ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వమువారు నిశ్చయించారు

ఈ సంవత్సరం కేటాయింపుతో కూడా కలుపుకొని ద్వితీయప్రణాళికా కాలంలో ఈట్రాజక్టుకిందకేటాయింపు మొత్తము రు 89 కోట్ల 10 లక్షలు అవుతుంది

జనాభా పెరిగి ఎక్కువ అయినందువ మాచర్ల పట్టణానికి వడపోసిన నీటి సరఫరా పథకమును వెంటనే తీయారు చేయాలనికూడా కంట్రోలు బోర్డువారు నిశ్చయించారు

సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షత వహించారు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ సత్యనారాయణ రాజు, ఆర్థికమంత్రి శ్రీ కోసు బ్రహ్మానంద రెడ్డి, కేంద్ర ప్రభుత్వాను తిరపున కేంద్ర జల విద్యుత్ మంత్రి సభ్యుడు డా॥ కె. యల్. రావు మరో ఇద్దరు ఉద్యోగులు పబ్లిక్ వర్క్సు, ఆర్థికశాఖ కార్యదర్శులు, నాగార్జున సాగర్ ప్రాజక్టు ఆర్థిక సలహాదారుడు, ప్రాజక్టు చీఫ్ ఇంజనీర్లు హాజరయ్యారు.

బోర్డువారు ఈ క్రింది అంచనాలను ఆమోదించారు

(1) పెన్‌షన్లకు, ఇతర సివిల్ నిర్వాణములకు రు 67 11 లక్షలు (2) కాలవల ప్రాంతము వర్షము కొలిచే పరికరాల ఏర్పాటు రు 60,000 లు, (3) కుడి కాలవ 34/6 మైలువద్దనాగు లేరుమీదఅక్విడక్టు నిర్మాణము రు. 29.71 లక్షలు (4) కుడి కాలవమీద పసు వేములవద్ద 4135 అడుగుల సారంగం నిర్మాణము రు 99 04 లక్షలు (5) సారంగము వెనుక భాగములో 2610 అడుగుల పొడుగున కొండను రాకటానికి రు 91.08 లక్షలు.

196 -61 లో డాము కట్టడమునకు జరిగిన ఏర్పాట్లు, కంట్రాక్టులు, లేట్లను పరిశీలించి ఆమోదించారు.

ఈ సంవత్సరాంతమువరకు నిబ్బందికి ఇస్తున్న నిర్మాణ భత్యమును ఇస్తూ వుండాలని నిశ్చయించారు.

నాగార్జునసాగరి డామువద్ద సహకార పాలసరఫరాయూనియన్ ఏర్పాటునిమయంలో స్వార్థమైనంతి త్వరలో ఒక పథకము తయారు చేయించవలసిందిగా సహకారశాఖ వారిని కోరాలనికూడా కంట్రోలు బోర్డువారు నిశ్చయించారు.

మీకు తెలుసునా

హైదరాబాదు అజంతా సిండికేటు P O ADONI, S. Rly, A P. వారికి ఆంధ్రప్రదేశ్ ప్రతి జిల్లాలలోను S.S L.C సమర్థతగల ఏజంట్లుకావాలి. రిప్లయికి మీ పేరుగల పోస్టు కవరు పంపాలి. చివరి తేది 30-10-1960.

కావలెను

మెట్రిక్, S S L.C. & P.U.C. పాస్ (or) ఫెయిల్ స్త్రీలు, పురుషులకు, అసిస్టెంట్ స్టేషనుమాష్టర్లుగను, వైర్ లెస్ సూరియం టెలిఫోన్ ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, సిగ్నలర్లుగను, ఉద్యోగములు చేయుటకు శిక్షణ యివ్వబడును Prospectusకు 25N P. పంపవలెను.

A. T. & W. T. College, Pothurivarithota, Guntur-1

ఫిలింస్ డివిజన్

వార్తా చలనచిత్ర ప్రదర్శనలు

ఈ వారములో విశ్వవిద్యాలయ విద్యాభివృద్ధి, పోలీసు ఆఫీసర్ల శిక్షణ, టిన్‌టా పాడుచునా (కలర్), రహదార్లపై; అవసరసహాయం, మధ్యప్రదేశ్, మరియు ఇటలిలో భారతీయ వార్తా చలనచిత్రాలు. సోమ, మంగళ, బుధ, గురువారములలో సా॥6x0॥లకు. పిల్లలకిమేటర్లు (మౌంట్ రోడ్డు.) ప్రవేశము 25 న. పైసలు.

DA 60/467

కో-ఆప్‌టెక్స్ సేల్సు ఎంపోరియం

వారి చిల్లర అమ్మకం పాలునకు రాజమండ్రి (ఆంధ్రప్రదేశ్) నందు వ్యాపారమునకు ప్రాధాన్యత గల ప్రాంతంలో తగిన పరతి కావలెను.

వివరములకు:

ది ఇంటర్‌స్టేట్ మార్కెటింగ్ ఆఫీసర్, ది మద్రాస్ స్టేట్ హాండ్‌లూం వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్, 84/1-ఎ, పాంథియన్ రోడ్, ఎగ్మూరు, మద్రాసు-8

నవరణ ప్రకటన

10-10-60 తేదిన ఆంధ్రపత్రికలో రాజంపేట పంచాయితీకి సంబంధించిన టెండర్లు పుచ్చుకొను తేది 19-10 60గా ప్రకటించడమైనది. సదరు తేది శెలవు రోజు అయినందున 24-10-60 తేదికి మార్చడమైనది కాన 19-10-60 కి బదులుగా 24-10-60 గా చదువుకొనవలెను. టెండరు నిబంధనలు పరతులు 10-10-60 తేది ప్రకటించబడిన వాటిలో మార్పులు ఏమీ లేవు.

(సం) ఎస్. బలరామిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

రాజంపేట పంచాయితీ ఆఫీసు 14-10-60

టెండరు నోటీసు

రాయదుర్గం పంచాయతి

అనంతపురం జిల్లా

ఈ క్రింద కనుపరచిన పేరుకు నీటి పరఫరాకు జి. ఐ. పైపులు రాయదుర్గం పంచాయతికి సప్లయి చేయుటకు సీలు చేయబడిన టెండర్లు రాయదుర్గం పంచాయతి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే 28-10-60 తేది సా॥ 4 గం॥ల వరకు తీసుకొనబడును. అదే దినము 5 గం॥లకు రాబడిన టెండర్లు తెరువబడును.

సప్లయి చేయవలసినవి:

40 అడుగులు-6॥, 80 అడుగులు-4॥ 2000 అడుగులు - 8॥, 2600 అడుగులు - 2॥, 150 అడుగులు - 1॥, 100 అడుగులు - ¾॥.

పై తెలుపబడిన సైజులకు టీలు, రెడ్యూసర్లు, బెండ్సు, ఫ్లాంజ్‌కాక్ మొదలగునవి యొక్క రేట్లు తెలుపవలయును.

చెల్లించవలసిన ధరావత్తు మొత్తము రూ 250/-

ఆర్డరు చేయబడిన 15 రోజులలోపల పరుకులు రాయదుర్గం పంచాయతి ఆఫీసు నందు డెలివరీ యివ్వవలయును.

తదితర వివరములు ఆఫీసు పని చేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

(సం) వై. కొండప్ప, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, రాయదుర్గం పంచాయతీ. అనంతపురం॥

టెండరు నోటీసు

కల్యాణదుర్గం పంచాయతీ

[అనంతపురం జిల్లా]

ఈదిగువ కనుబరచిన పనికి సీలు వేసిన టెండర్లు 21-10-60 వ తేది సా॥ 4 గం॥ వరకు కల్యాణదుర్గము పంచాయతీ ఆఫీసులో ఈ దిగువ సంతకము చేసినవారిచే తీసుకొనబడి అదే దినమే సా॥ 4-15 గం॥లకు తెరవబడును. టెండరు వివరములను ఆఫీసు పని చేయు కాలములో ఆఫీసునందు తెలుసుకొనవచ్చును. ఎస్టిమేటు కాపీలను కోరువారు ఎస్టిమేటు 1 కి రూ. 1-0-0 చెల్లించి వాటిని పొందవచ్చును. టెండర్లు పత్రాలములో కాని, డిపాజిట్టు మొత్తము చెల్లించిన రసీదుతో కాని రానియెడల అట్టి వాటిని నిరాకరింపబడును మూడు నెలల్లోపల పనిని పూర్తి చేయు వారు మాత్రమే టెండరు పెట్టవలయును.

పని వివరము	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు
కల్యాణదుర్గం పంచాయతీవారి పిల్లల పార్కు సంక్షేమదిశగా రూ. 4 గూడుతకట్టించుట	6600/-	330/-

(సం) పి. చెన్నారెడ్డి, ఎగ్జిక్యూటివు ఆఫీసర.

క్రీడారంగం

హవల్దార్ మోతీసింగ్‌కు మౌటింగ్ ఛాంపియన్‌షిప్

ఆంధ్రప్రదేశ్ పోటీల పరిసమాప్తి

హైదరాబాద్, అక్టోబర్ 16: నేడిక్కడ సమాప్తమైన ఆంధ్రప్రదేశ్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో వ్యక్తి ఛాంపియన్‌షిప్‌ను హవల్దార్ మోతీసింగ్ సాధించారు.

సికిందరాబాద్ ఇ ఎమ్ ఇ. సెంటర్ పెక్కు పోటీలలో గెలుపొందింది.

హవల్దార్ మోతీసింగ్ 485పాయింట్లు సాధించి, నాయక్ జాగర్ సింగ్ 426పాయింట్లుసాధించి సర్వీసెస్ రైఫిల్ షూటింగ్‌లో భారతి ప్రమాణాన్ని అధిగమించారు.

రివాల్వర్ షూటింగులో మేజర్ భీమా (గోమ్ ఒలింపిక్స్‌లో భారత ప్రతినిధి) రెండు రకాల పోటీలలో ప్రథమస్థానం వహించారు.

బహుమాన ప్రదానోత్సవ సభకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ అధ్యక్షత వహించారు. శ్రీమతి లలితాసచార్ బహుమతులు పంచి పెట్టారు

సర్వీసెస్‌కు ఈతబిరుదు

బెంగాల్‌కు స్త్రీల, బాలుర ఛాంపియన్ షిప్

కలకత్తా, అక్టోబరు 16 —17-వ జాతీయ ఈత, వాటర్ పోలో పోటీలు నేడిక్కడ సమాప్తమైనవి ఈ సంవత్సరం కూడా పురుషుల ఈత ఛాంపియన్‌షిప్‌ను సాయుధసేవలజట్టు గెలుచుకున్నది. వీరు మొత్తం వంద పాయింట్లు సంపాదించారు. 41 పాయింట్లతో బెంగాల్ ద్వితీయస్థానం వహించింది

స్త్రీల, జూనియర్ల ఛాంపియన్‌షిప్‌లు రెండింటినీ బెంగాల్ సాధించింది.

వాటర్ పోలో ఛాంపియన్‌షిప్‌ను బెంగాల్ తిరిగి సాధించింది. ఫైనల్‌లో బెంగాల్, బిరుటి విజేతలైన బొంబాయిని 6-3 గోలులతో ఓడించారు.

నేడు ఈతపోటీలలో మూడింటిలో జాతీయ ప్రమాణం అధిగమించబడింది. వాటి వివరమిది:

పురుషులకు: 200 మీటర్ల ఛాతీ-(1) రామదేవ్ సింగ్ (సర్వీసెస్)-రెండు నిమిషాల 45.6 సెకండులు.

100 మీటర్ల బటర్‌ఫ్లై స్ట్రోక్ (1) సి. పాల్ (సర్వీసెస్) ఒక నిమిషం 11 సెకండులు.

స్త్రీలకు: 4×100 మీటర్ల సులువీత రిలే: (1) బెంగాల్. ఐదు నిమిషాల 55 2 సెకండులు.

మహిద్ యార్ ఖాన్ సెంచరీ

హైదరాబాద్ జూనియర్ క్రికెట్ ఆటగాడు

బెంగుళూరు, అక్టోబర్ 16: రామచంద్రరావు కీల్డుకై హైదరాబాద్-మైసూర్ జూనియర్‌లకు జరుగుతున్న క్రికెట్ పోటీలో నేటి (రెండవరోజు) విశేషం హైదరాబాద్ రెండవ ఇన్నింగ్సులో మహిద్ యార్ ఖాన్ 106 పరుగులుచేసి రన్ ఔట్ కావడం.

నేటి సాయంకాలానికి స్కోరు యిలా వుంది.

హైదరాబాద్: మొదటి ఇన్నింగ్స్—65.

మైసూర్. మొదటి ఇన్నింగ్స్—200

(జగన్నాథ్ 70, జె. బి. పటేల్ 61; సబీర్ 26 పరుగులకు ఒక వికెట్, ఖలీం ఉల్ హక్ 86 పరుగులకు నాలుగు వికెట్లు, ఇస్రీకరుద్దీన్ 39 పరుగులకు ఐదు వికెట్లు పట్టపరిచారు).

హైదరాబాద్: రెండవ ఇన్నింగ్స్-తొమ్మిది వికెట్లకు 197.

(భూమన్ కుమార్ -మూడు, సబీర్ -తొమ్మిది ఖాదర్ హుస్సేన్-0, ప్రేమ్ కుమార్-మూడు, ఖలీం ఉల్ హక్-12, మహిద్ యార్ ఖాన్-106, మహేంద్ర కుమార్-రెండు, రాధాకృష్ణ-87, ఇస్రీకరుద్దీన్-తొమ్మిది, ముజవార్ అలీ-నాలుగు-తొమ్మిది (ఔట్ కాలేదు), గోవర్ధన్-రెండు (ఔట్ కాలేదు), ఎక్స్ ట్రాలు-ఐదు; భాస్కర్, పజ్జల్ హుస్సేన్, శ్యామ్ తలా రెండు వికెట్లు పట్టపరిచారు).

3 వికెట్లకు 426 పరుగులు

మహారాష్ట్రతో పోటీలో బొంబాయి ప్రజ్ఞ

పూనా, అక్టోబర్ 16: బొంబాయి (నిరుటి విజేతలు) మహారాష్ట్ర పశ్చిమ మండలం రంజీట్రోఫీ పోటీలో, నేడు-రెండవరోజు-బొంబాయి మూడు వికెట్లకు 426 పరుగులు గావించి 'డిక్లేర్' చేయ్యగా మహారాష్ట్ర మూడు వికెట్లకు 142 పరుగులు మాత్రమే చెయ్యగలిగింది.

పోర్కరు సంగ్రహ స్వరూప మిగా బొంబాయి' మొదటి ఇన్నింగ్స్-3 వికెట్లకు 'డిక్లేర్' చెయ్యగా 426 (ఎమ్. ఎల్. అప్టే 53, ఎస్ జి. అధికారి 192, హెచ్ అమోలినాలా 111, ఉమ్రిగార్ 34 ఔట్ కాలేదు, రామ్ చంద్ 15-ఔట్ కాలేదు, ఎక్స్‌ట్రాలు-వికెట్లు).

21 భోసెల్ 85 పరుగులకు మూడు

మహారాష్ట్ర: మొదటి ఇన్నింగ్స్-మూడు వికెట్లకు 142.

(షేక్ మహమ్మద్ -6ఔట్ కాలేదు, భోసెల్ -18 ఔట్ కాలేదు).

బరోడా, ఉత్తర పంజాబ్‌ల విజయం

అటాలో 16 వ తేదీన అంతమైన పశ్చిమమండలం పోటీలో బరోడా సజరత్‌పై ఇన్నింగ్స్ 125 పరుగులతో విజయమొందగా శ్రీనగర్ లో 16వ తేదీన ఉత్తరమండలం పోటీలో ఉత్తర పంజాబ్, జమ్మూకాశ్మీర్‌ను 10 వికెట్ల తేడాతో ఓడించింది.

హైదరాబాద్ బాస్కెట్ బాల్ పోటీలు

హైదరాబాద్, అక్టోబరు 16: సాయుధదళాల బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు నేడిక్కడ ప్రారంభమైనవి

దక్షిణ రంగం జట్టు, తూర్పురంగం టీమును 116 46 పాయింట్లతో ఓడించింది.

ఇంకొకమ్యాచ్‌లో నాగాదళం, వైమానికదళం చెరి 66 పాయింట్లు సంపాదించినవి

ఫుట్ బాల్ వార్తలు

బొంబాయిలో అక్టోబర్ 16 వ తేదీని నోవర్స్ కప్ ఫుట్ బాల్ టోర్నమెంటు ప్రారంభమైంది. బర్మాషెల్ స్పోర్ట్స్‌క్లబ్, మాంగుబోఫ్ స్పోర్టింగ్‌ను 5-1 గోలులతో ఓడించింది.

సంతోష్ ట్రాఫీకి జాతీయ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలను జనవరి ఏడవ తేదీనుంచి కాలికట్‌లో నిర్వహించేందుకు కేరళ ఫుట్ బాల్ సంఘ కేంద్ర సమితి నిర్ణయించింది. లీగ్-నాక్ ఔట్ పద్ధతిలో జరిగే పోటీలలో పాల్గొనే జట్టులు క్రిందివర్గాల క్రింద చేర్చబడినవి.

(1) అస్సాం, బీహార్, ఒరిస్సా, కేరళ్వేస్.

(2) రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, సర్వీసెస్.

(3) బొంబాయి, ఢిల్లీ, మధ్యప్రదేశ్.

(4) మద్రాసు, ఆంధ్ర, మైసూర్.

రాజమండ్రి మాంసవిక్రేతల సంఘం

రాజమండ్రి, అక్టోబరు 12. రాజమండ్రిలోని మాంసవిక్రేతలు, యీ నెల 16వ తేదీని వాణిజ్యమండలి కార్యాలయంలో మండలి అధ్యక్షులైన శ్రీ దేవతి రామమోహనం పు అధ్యక్షతన సమావేశమై తమ సంఘానికి శ్రీ షేకు మస్తాన్ (అధ్యక్షుడు), శ్రీ మహమ్మద్ షౌకత్ అలీ (ఉపాధ్యక్షుడు), శ్రీ ఈపు అప్పారావు (కార్యదర్శి), శ్రీ బొట్టా సూర్యారావు (కోశాధిపతి), సర్వశ్రీ కొయ్యాని అప్పారావు, షేకు కాళం, కొయ్య పెదసత్యం, కొయ్య చినసత్యం, షేకు బడేమియా గార్లతో ఒక కార్యనిర్వాహకవర్గమును ఎన్నుకున్నారు.

గోర్లెలూ మేకలమీద ఇటీవల కొత్తగా విధించబడిన కొనుగోలు పన్నును, నిల్వఉంటే పరుకు అంతా పాడై నష్టపోయే మాంసవిక్రేతలపై విధించుట అధర్మమనీ, కనుక ఆ పన్ను విధింపు రద్దుచేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

యీ పన్ను తీసివేయాలని కోరుతూ సర్వశ్రీ వనం నాగేశ్వరరావు, షేకు మస్తాన్, దొంతిల తాతారావు, చేమకూర శ్రీనివాసరావు, గొల్ల సదాశివరావు, బొట్టా సూర్యారావు, మహమ్మద్ మస్తాన్ అలీ, తాడిమళ్ల తాతారావు ప్రసంగించారు. (స్వ. వి)

లక్నో విశ్వవిద్యాలయ విద్యార్థుల విడుదల

లక్నో, అక్టోబరు 16. గత జూలై నెలలో, లక్నో విశ్వవిద్యాలయం విద్యార్థులు చేసిన ఆందోళన అలజడుల పందర్భంలో అరెస్టయిన ముగ్గురు విద్యార్థులను విడుదలచేయవలసిందని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నేడు ఆజ్ఞలు జారీ చేసింది.

ఇకముందు ఎటువంటి ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనమని గడిచిన దానికి చింతిస్తున్నామని విద్యార్థులు, వారి సంరక్షులు హామీఇచ్చిన తరువాతనే ఈనిర్ణయం జరిగింది.

'దీపమంగళ జ్యోతి'

ఆకాశవాణి ప్రత్యేక కార్యక్రమం

మద్రాసు, అక్టోబరు 17 మద్రాసు నుండి అక్టోబరు 19 వ తేదీ ఉదయం 4-30 లకు 'దీపమంగళజ్యోతి' ప్రత్యేక కార్యక్రమమును ప్రసారం చేస్తారు ఆకాశవాణి విజయవాడ కేంద్రం రిలే చేస్తుంది. ఈ కార్యక్రమంలో రాజరత్నంపిళ్లై నాగస్వరము, భాగవతి పక్కవము, లలితసంగీతము వుంటాయి

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు - ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు - ఉ॥ 8; మ॥ 1-30; రా॥ 9]

బుధవారం, అక్టోబరు 19:

హైదరాబాదు-(ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-15 కోటిక్షేత్రం 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీతశిక్షణ రాగ్ భూపాలి

మ॥ 12-30 (విజయవాడనుండి రిలే) 1. మహిళా సమాజం 1-30 లయ విన్యాసం: 2. రవిశంకర్: సితార్ 2-10 ఉ. వా. 2-20 హైదరాబాద్ బి బలె 2-50 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో కదంబ కార్యక్రమము 7-15 ఆడాన్ ప్రదాన్ 7-30 (మద్రాస్‌నుండి రిలే) 9-15 ఉ వా. 9-30 ఢిల్లీనుండి రిలే 9-45 (ఢిల్లీ నుండి రిలే) 11. వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

ఉ॥ 6-30 ఎ బలె.

మ॥ 12-30 ఎ బలె, 2-00 కవులరాఘవన్, ఎమ్. శేషరావు: బలెలిన్, 2-50 వాతావరణ సూచన.

సా॥ 6-00 ఎ బలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఎ బలె, 9-15 సంగీతవాటక గీతాలు, 9-30 (తిరుచ్చినుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-00 వాగేయం (పైడిపాటి) బృందగానం 6-40 (హైదరాబాద్ నుండి రిలే) 7-15 హైదరాబాద్ బలె 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 (హైదరాబాద్ నుండి రిలే) 1-30 శాస్త్రీయ సంగీతం 2-00 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 9-15 లలిత సంగీతం 9-30 (తిరుచ్చినుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్-(ఎ)

(416 7 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7-00 తుది ప్పాడిల్ గళి 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళము) 7-15 ఉ. వా. 7-30 నామగిరి పేళైకృష్ణన్ వాద్యస్వరం 8-00 మధురగీతం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళము) 1-00 (తిరుచ్చినుండి రిలే) 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2-00 ఉ. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు (తమిళము) 2-40 వాతావరణ సూచన.

సా॥ 5-30 ఎస్. రవీంద్రన్: వీణ 6-05 ప్రాంతీయ శేయిదినకళి 6-15 (తిరుచ్చి నుండి రిలే) 7-15 ఉ. వా. 7-30 సంగీత చక్రేశ్వరం 9-00 భక్తి గీతావళి 9-30 (తిరుచ్చినుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-(బి)

(211.8 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ బలె, 7-15 వాద్య గోష్ఠి, 7-30 ఎ బలె.

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం (తమిళము), 12-30 ఎ బలె, 1-00 కదంబం, 1-40 గీతమంజరి, 2-00 మధుర గీతం, 2-10 ఎ బలె.

సా॥ 5-30 వాద్యసంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లము), 6-00 ఆం. వా 6-05 ఎ బలె, 6-15 కార్యక్రమ వివరణ (తమిళము), 6-20 కదంబం, 7-15 బృందగానం, 7-30 ఎ బలె, 9-15 ఆంగ్ల ప్రసంగం, 9-25 వాద్య సంగీతం, 9-30 (ఢిల్లీ నుంచి రిలే), 9-45 పాశ్చాత్య సంగీతం, 10-30 ప్రసార సమాప్తి.

ఉప్పెన, తుఫానువల్ల 3000 మంది మృతి

తూర్పుపాకిస్తాన్ లో విషాదం

ఢాకా, అక్టోబర్ 17: క్రిందటి సోమవారంనాడు తూర్పు పాకిస్తాన్ కోస్తా ప్రాంతాలపై దెబ్బతీసిన తుఫాను, ఉప్పెన తాకిడికి ఒక్క నవఖాలీజిల్లాలోనే కనీసం మూడువేల మందిదాకా మరణించిఉంటారని భావిస్తున్నారు.

ఈ తుఫానుదెబ్బకు గురి అయిన ప్రాంతాల్లో పర్యటించే నిమిత్తం తూర్పు పాకిస్తాన్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ అజామ్‌ఖాన్ నిన్న నవఖాలీకి వచ్చినప్పుడు ఈ తుఫాను సముద్ర పుకెరటాల భీభత్సాన్ని గురించిన వివరాలను ఆయనకు హృదయవిదారకంగా వినిపించారు.

వివిధవర్గాలనుంచి స్థానిక అధికారులు సేకరించిన వారలు ఆధారంగా ఈవిషాదాన్ని వివరించబడ్డది. చార్ జబ్బార్, ఛార్ అమీన్, చార్ హాతియా, ఛార్ భాటా, చార్ అలెగ్జాండర్, చార్ రామ్‌గతీ అనే అరు చిన్న చిన్న దీవుల్లో నిప్రజలు ముఖ్యంగా ఈ తుఫానువాత పడ్డారు ఇవన్నీ నవఖాలీ కోస్తాకు సమీపంలో బంగాళాఖాతంలో ఉన్నాయి

ఈ దీవుల్లో ఎంతమందిమరణించిందీ, ఎంత ఆస్తి నష్టమైందీ వివరాలు సేకరించటంకోసం రెవన్యూబోర్డు సభ్యుడు శ్రీ యస్. యమ్. హసన్‌ను గవర్నర్ పంపించారు.

ఆప్రాంతం మొత్తం జనాభా మూడులక్షలు.

మొత్తం నివాసగృహాలు తడితిరభవనాలలో 80 శాతం ధ్వంసమై పోయినట్లు ఇక్కడికి అందినవార్తలనుబట్టి తెలియవచ్చింది

మామూలు అలలకంటె 10 అడుగుల ఎత్తున బ్రహ్మాండమైన సముద్రపు కెరటాలు ఉవ్వెత్తున లేచి ముంగు ఊదీవులమీద పడ్డాయనీ ఆ తరువాత తుఫాను ప్రారంభమై దాదాపు 6 గంటలసేపు సాయంత్రం 6 గంటల మొదలు అర్ధరాత్రివరకు ఎడా పెడా కొట్టిందనీ తెలుస్తున్నది.

చాలా శవాలు ఈ అలల్లో కొట్టుకొనిపోయి ఉంటాయని అనుకుంటున్నారు.

ఇక పసుపక్షుల్యాదులమాట లెక్కలేదు. అవి అసంఖ్యాకంగా నశించిపోయాయి.

ఈ తుఫాను దెబ్బకు నవఖాలీపద్ద 21 మంది నివాసులై వారని మరోక అధికార ప్రకటన వెల్లడించింది. నవఖాలీ జిల్లాలో ఎంతలేదన్నా 15 వేల గృహాలు నేలమట్టమైపోయాయి. మరో 20 వేల ఇళ్లు కొంతమేరకు దెబ్బతిన్నాయి. వెయ్యి విద్యాసంస్థలకు గూడా నష్టం సంభవించింది, అని గవర్నర్‌కు సమర్పించిన తొలి నివేదికలు పేర్కొన్నాయి.

ఇంతటి ఉప్పెనను ఇటీవలి కాలంలో ఎన్నడూ చూచిన జ్ఞాపకంలేదని వయోవృద్ధులు చెప్తున్నారు

గంటకు 70 మైళ్ల వేగంతో వీచిన ఈ తుఫాను అనేక చేపల పడవలను ముంచివేసింది. చిన్న చిన్న నౌకల్లోని పరుకు సముద్రంపాలైంది.

తుఫానువిజృంభించినప్పుడుసముద్రంలో చేపలు పట్టుకుంటూ మునిగిపోయిన వారు మునిగిపోగా ఆ పడవల్లోనుంచి బ్రతికి బయటపడ్డవారిని ఓడలు పైకితీసి కాపాడాయి.

ఫిలిప్పీన్‌లో తుఫాను 41 మంది మృతి

మనిలా, అక్టోబర్ 15: తుఫాను, కుంభవృష్టి మూలంగా సంభంగా నది పొంగి ఇక్కడికి ఉత్తరంగా సుమారు 80 మైళ్ల దూరంలో ఉన్న మూడు పట్నాలను ముంచివేసింది.

ఈ తుఫానులో 41 మంది మరణించినట్లు ఇప్పటివరకు అందిన వార్తలనుబట్టి తెలియవచ్చింది.

బీహారులో వరదలు: గంగానది ఉప్పొంగు

పాట్నా, అక్టోబర్ 15 గంగానది మరలా ఉప్పొంగినపళలితంగా పాహెజ్ కంజ్, రాజ్ మహల్ ధానాలలో నది గట్టు వెంటవున్న కరై (ఒక విధమైన కాయధాన్యము) కొరుకొట్టుకపోయింది సుమారు 10 వేల యకరాల పొగుభూమిని వరదనీళ్లు ముంచివేశాయి, అని నేడిక్కడికి తెలియవచ్చింది.

గత రెండవారాల్లో పాహెజ్ కంజ్ పట్టణంలో గంగానది నీటిమట్టము 6 అడుగులు పెరిగింది. మీదుగానది గట్టు దాదాపుగా తెగిపోయి నందున వరదనీళ్లు వెయ్యి ఎకరాల పరిపాలంలో యిసుక మెట్ట వేసిందని భాగల్ పూర్ నుండి వచ్చినవార్త తెల్పుతున్నది.

కామరూన్స్‌కు ఘనాపరిగణన

యాపూండీ (కామరూన్స్), అక్టోబర్ 16. ఇటీవలే స్వతంత్రమైన కామరూన్స్‌ను ఘన పరిగణించినట్లు ఘనాఅధ్యక్షుడు శ్రీ నక్రుమా ఇవ్వాళ కామరూన్స్ అధ్యక్షుడు అహమ్మదౌఅహిడ్జోకు టెలిగాం ద్వారా తెలియజేశారు. ఉభయదేశాలూ త్వరలోనే ఒకదానికొకటి రయబారులను నియమించుకొంటాయి.

మార్కెట్ ధరలు

హైదరాబాద్

హైదరాబాదు, అక్టోబరు 17. శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.

1 పన్నబియ్యం	66/74
2 దొడ్డుబియ్యం	55 80/57.15
3 అర్కుట్టు బియ్యం	58 95/60 30
4 సంబరు 19 బియ్యం	58.05/59 65
5 కొట్టిబియ్యం	51 25/55.15
6 సెం 24 బియ్యం	66 95/68.75
7 ఎస్. కె. కె బియ్యం	65.20/66.10
8 కుసుమబియ్యం	60/75
9 కె 12 బియ్యం	62 50
10 ఢిల్లీ భోగాలుబియ్యం	60 75/61 65
11 తెల్లజొన్నలు	44 65/48 25
12 దాపజొన్నలు	38.40/41.05
13 పచ్చజొన్నలు	28 60/31 25
14 పసుపు	103/112
15 కందులు	46 47/50
16 ఎర్రకంగులు	38.40/42 85
17 పెసలు	42 85/44 85
18 మినుములు	42/47.35
19 లంకలు	
20 శెనగలు	42/46 45
21 ఉలవలు	40 20/41.55
22 బెల్లము	35/50
23 మిర్చి	80
24 చింతపండు	65/104
25 ఉర్లగడ్డ	15/19.15
26 గోధుమలు	62.05/68 75
27 ఎర్రగోధుమలు	51 80/52 35
28 మక్కగోధుమలు	
29 కుసుమలు	66.10
30 నువ్వులు	120/135
31 ఇలాతిపలుకు చిన్నది	
32 ఇలాతిపలుకు పెద్దది	
33 ఆముదాలు	62.50/66 55
34 పత్తిగింజలు	36.65/37.50
35 మాసె 12 శేర్లు	
36 పెద్ద కందిపప్పు	67/71 45
37 చిన్న కందిపప్పు	60/62 5.
38 మినపప్పు	64 30
39 పెసరపప్పు	57/59 40
40 శెనగపప్పు	53/54.50
41 సీరశెనగపప్పు	50.90/58.60
42 లంకపప్పు	37.50/38.40
43 ధనియాలు	115
44 ఇలాతికాయ	55/66

బంగారు మార్కెట్

హైదరాబాదు, అక్టోబరు 17: శ్రీ సముద్రాల రాఘవులుగారి బంధయ్య, పండి బంగారంవర్తకులు, సిద్ధియాంబర్ బజారు, హైదరాబాదు. ఫోన్ నెంబరు 4890.

1. బంగారం	188 50
2. అశోకదీపు	188 75
3. పవరను	88 00
4. పండి 100 తులాలం	220.00
5. చిల్లర తులం	2.25

హనుమాన్ జంక్షన్

హనుమాన్‌జంక్షన్, అక్టోబరు 14: ఈ మార్కెట్‌లో వేరుశెనగ నూనె ధర విపరీతంగా పెరిగింది. కారణం వర్షాలు లేకపోవటం, పంట కన్పించకపోవటం, ఏదో కొద్దిగా పండినందున నూనెకు మంచి గిరాకీ పెరిగింది. రోజురోజుకీ నూనెధర పెరుగుతూనే వున్నది

14 తేదీన ధరలు ఇలా వున్నాయి:

ధాన్యం, 166 పౌన్లు బస్తా 1 కి

అక్కుట్లు	29-00
కృష్ణకోటుకలు	30.50
కిచిడీ	32-00
కొత్తకరువు అక్కుట్లు	24-25
అక్కుట్లు 246 పౌన్లు బస్తా.	65.00
కృష్ణకోటుకలు	70-50
కిచిడీ	72-50
నూకలు	54-00
పాత వేరుశెనగకాయ 25పౌన్లు మ.	7-50
కొత్తకాయ	5-50
వేరుశెనగ నూనె (బాణ్యం)	25-25
వేరుశెనగపిండి	
బస్తా. 1 కి 160 పౌన్లు గలది.	38-25

(స్వ. వి.)

మద్రాసు

మద్రాసు, అక్టోబరు 17;

నవరను (8 గ్రాములు)	రు 90-00
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు 116-25
మూసా బంగారం (10 గ్రాములు)	రు. 114-50
వెండి దిమ్మెలు రెడి (1 కిలోగ్రామ్)	రు 194-25
వెండి చిల్లరధర (10 గ్రాములు)	రు 2-05

వేరుశెనగ నూనె

(226 86 కిలోగ్రాము)

మద్రాసు గిడ్డంగివద్ది చిల్లరగా ఎక్స్‌పెల్లర్ శ్రీ యస్. యస్. ఎ. రెడీ రూ. 448

ఆముదం

(226.80 కిలోగ్రాము)

తిరుపత్తూరు 325

వేరుశెనగపప్పు

(240 86 కిలోగ్రామ్)

మొదటిరకం ఎండకాలపు పంట 240

మీడియమ్ 230

(16 కిలోగ్రాము)

స్టీలర్ యం. యస్. రూ 44-75

ఆరోస్	రూ 44 25
గాజా	రూ 44-25
మిరపకాయలు (1 కిలో గ్రాము)	2-70

మేలురకం వరికి పరిశోధనలు

ఫిలిప్పీన్స్‌లో

న్యూఢిల్లీ, అక్టోబరు 15: ప్రపంచమొత్తంపై బియ్యం ఉత్పత్తిని అనేక రెట్లు పెంచగల కొత్తరకం, వరిజాతులు గురించి ఫిలిప్పీన్స్‌లో పరిశోధనలు జరుగుతున్నవి ఇందుకుగాను అక్కడ అంతర్జాతీయ బియ్యం పరిశోధనమండలి కొల్లబోతున్నారు జూలైలో పని, పరిశోధనలుప్రారంభం కాగలవు. ఆ సంస్థతో పూర్తిగా సహకరించేందుకు భారత ప్రభుత్వం అంగీకరించినట్లు తెలుస్తున్నది.

కటక్‌లోని కేంద్రబియ్యం పరిశోధన సంస్థ కార్యక్రమాలను, ఫిలిప్పీన్స్‌లోని సంస్థ కార్యక్రమాలను సమన్వయం చెయ్యడానికి ఆలోచనలుజరుగుతున్నవి.

మైసూర్‌లో చేనేత సంఘాల దుస్థితి

పరపతి సదుపాయాలకు సిఫార్సు

బెంగుళూర్, అక్టోబరు 15: కేంద్ర (అపెక్స్)బ్యాంకు చేనేత కార్మికుల సహకార సంఘాలకు నూలు సరఫరా చేసి తయారైనవస్త్రాలను తీసుకోవటం ద్వారా ఉత్పత్తి కార్యకలాపాలకు వాటిని తన ఏజెంటుగా నియమించాలని మైసూర్ రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు రిజర్వుబ్యాంకు పరపతి స

కుటుంబం యావత్తూ ఆత్మహత్య

చెంగల్పట్టుజిల్లా తండలగ్రామంలో దుర్ఘటన: బావిలో 8 మంది శవాలు

చంగల్పట్టు, అక్టోబరు 16: తిరుప్పోరూర్ - మహాబలిపురం రోడ్డులో తిరుప్పోరూరుకు మైలు దూరములోని తండల గ్రామం బావిలో 8శవాలు కనిపించాయి. ఇవి మద్రాసు వాస్తవ్యులైన భార్య, భర్త ఆరుగురు పిల్లల శవాలయి వుండవచ్చునని, బహుశా వీరు ఆత్మహత్య చేసుకొనివుంటారని భావించబడుతోంది.

సి.ఐ.డి పోలీసులు పుగమునిశివం మద్రాసులోని జార్జిటవున్ తిరుప్పల్లి వీధిలో 21 వ నంబరు ఇంట్లోవుంటూ కాలెక్సుకంపెలో టర్నరుగా పనిచేసే పుణ్యకోటిదిగా గుర్తించారు.

తిండలం వాస్తవ్యుడు శ్రీ పట్టనాయకర్ నిన్న ఉదయం 8 30 లకు తన చేలో బావిలో ఒక స్త్రీ, ఆరుగురు పిల్లలశవాలు తేలుతూవుండగా చూచి గ్రామ మునసబుకు తెలియపర్చారు. గ్రామ మునసబు పోలీసులకు తెలియజేయగా వాగు వచ్చి బావిలో వెతుకగా పురుషుని శవం కూడా దొరికింది. బావిదగ్గర అరవంలో వ్రాసిన ఒక చీటీవున్న అగ్గిపెట్టె దొరికింది అందులో వీరి చావుకు తామే బాధ్యులమని వ్రాసివుంది, ఇంకా దానిలో పుణ్యకోటి చిరునామా, 14 వ తేదీ కూడా వుంది.

పుణ్యకోటి సకుటుంబముగా 10 వ తేదీన బయలుదేరి పుగుచ్చేరివెళ్ళి, 12 వ తేదీన తిరుప్పోరూరు చేరినట్లు అక్కడ ఒక సత్రములో బస చేసినట్లు తెలుస్తున్నది. పుణ్యకోటి వయస్సు 40 అతని భార్య రాబిక్కమ్మ అమ్మ వయస్సు 80. పిల్లల వయస్సు ఏడాదినుంచి 11 ఏళ్ళ వరకు వుంటుంది.

తిరుప్పోరూరు పోలీసుస్టేషన్ తాలూకా హెడ్ కాన్‌స్టబుల్ పంజానామా జరిపించారు. డా॥ వరియర్ శవపరీక్ష చేశారు.

జైలులో తంగయ్య ఆత్మహత్యాయత్నం

మదురై, అక్టోబరు 16. పంబిక్కై వినోద యాత్రికుల కేంద్రం వద్ద గత జూన్‌లో జరిగిన సాయుధ దొంగతనం సందర్భంలో అరెస్టు చేయబడిన తంగయ్యకు జైలులో ఆత్మహత్య చేసుకోవటానికి యత్నించాడనే ఆరోపణపై పెరియార్ కుళం అదనపు మేజస్ట్రేటు నాలుగు మాసాల కఠిన శిక్షవిధించారు.

జైలుగదిలో ఉన్నప్పుడు తంగయ్య గాజు పెంకులు మింగి ఆత్మహత్య చేసుకోవటానికియత్నించాడని నేరారోపకులు వాదించారు. తంగయ్యను మదురై కేంద్ర కారాగారానికు పంపించారు. ఆయన సహచరుడు బాలయ్య పెరియార్‌కుళం జైలుకు తీసుకొని వచ్చారు.

క్రిందటి జూన్‌లో మదురై డిండిగల్ లనుంచివచ్చిన వినోద యాత్రికుల తంగయ్య, అతని సహచరుడు తుపాకులు చూపించి రు 10 వేల విలువగల నగలను అపహరించి ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ

నూతన కార్యవర్గం

న్యూఢిల్లీ, అక్టోబరు 17: ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ సర్వసభ్య సమావేశం తీర్మానము ననుసరించి అధ్యక్షుడు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి (శ్రీ) విశ్వనాథ సత్యనారాయణను ఉపాధ్యక్షుడుగా నియమించారు

ఈ క్రింది పదకొండుగురిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు:

శ్రీయుతులు నార్ల వెంకటేశ్వరరావు, డి. రామానుజరావు, రాయప్రోలు సుబ్బారావు, అబ్బూరి రామకృష్ణారావు, శ్రీ వెంకటేశ్వరవిశ్వవిద్యాలయం రిజిస్ట్రారు (శ్రీ) రామానుజరావు నాయుడు, డాక్టరు బి. రామరాజు, డాక్టరు డి. వెంకటావధాని, పి. సత్యనారాయణరాజు (తిణుకు) హంబీబుర్ రహమాన్, సి. నారాయణరెడ్డి, శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ (శ్రీ) బోయి భీమన్నను సాధారణసభ్య తీరపున అర్థిక సంఘం సభ్యుడుగా నియమించారు.

మైసూర్ రాష్ట్రంనుంచి ఆంధ్రకు

మళ్లా మిడతలదండు ప్రమాదం

బిజాపూర్ వైపునుంచి ప్రయాణం: సరిహద్దుజిల్లా ప్రజలకు హెచ్చరిక

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాద్, అక్టోబర్ 16 కొత్త మిడుతలదండు దాడీతూర్చి ఆంధ్రప్రదేశ్‌కు హెచ్చరికలుచేరాయి. ఇప్పుడు బీజాపూర్ లోవున్న ఈదండు ఆగ్నేయ దిశగా కదులుతున్నట్లు మైసూర్‌కు అతిరాపువున్న జిల్లాల్లో ప్రవేశించవచ్చునని భావిస్తున్నారు. ఈ జిల్లాలోని కలెక్టర్లకు వ్యవసాయశాఖ ఉద్యోగులకు హెచ్చరికలు ఇచ్చారు.

ఇది ఇల్లా పుండగా ఈవారారంభంలో (శ్రీ) కొకుళము జిల్లాలో ప్రవేశించిన మిడతలు చెల్లాచెదరై మూడువైపులకు పాగిపోతున్నాయి. ఒకజట్టు ఈశాన్యముగా పోతున్నది. దీనివల్ల నరసన్నపేట టెక్కలి తాలూకాలకు దెబ్బతినుల వచ్చును. మరోజట్టు (శ్రీ) కొకుళము పట్టణం పరిసరప్రాంతాల్లోవుంది. మూడవజట్టు దక్షిణానికి ఖుల్లి విజయనగరం మీదుగా భీమునిపట్టణం తాలూకా డొంకాడవైపు వెడుతోంది.

అరబ్బు రిపబ్లిక్కులో విధ్వంసక చర్యలు

జోర్డాన్ ప్రభుత్వ ప్రోత్సాహం: నాసర్ విమర్శ

డమాస్కస్, అక్టోబర్ 16: అరబ్బు రిపబ్లిక్‌లో అశాంతిని రేపే ఉద్దేశంతో జోర్డాన్ ప్రభుత్వం హుస్సేన్ సిరియాలోకి విధ్వంసకులను పంపుతున్నారని అధ్యక్షుడు నాసర్ ఇవ్వాళ అన్నారు.

హామా అనేచోట ఉపన్యసిస్తూ (శ్రీ) నాసర్ ఇంకా ఇట్లా అన్నారు హుస్సేన్ సరిహద్దున సమీకరించిన సైనికులలో పలువురు వారంతటవారే వచ్చి మనకు లొంగిపోయారు ప్రేలుడు పదార్థాలతో మనదేశంలోకి వచ్చిన పలువురు విధ్వంసకులను మన ఉద్యోగులు అరెస్టు చేశారు. ఈ అరెస్టయినవారు జోర్డాన్‌లో జాల్మీ ప్రభుత్వం పంపుతోందనీ, తమను ఇక్కడికి బలవంతాన పంపారనీ చెప్పారు.

హుస్సేన్ అమ్ముడుపోయిన వ్యక్తి అనీ, అందుకనే అతను బాహ్యజ్యవాదం తరపున యూదులకు అనుకూలంగానూ మాట్లాడుతున్నాడనీ తెలిసినందువలనే నేను సమితిలో ఆయనకు జవాబు చెప్ప నిరాకరించాను.

సిరియన్ గూఢచారులకు శిక్షలు

ఇజ్రేల్‌కు గూఢచారులుగా పని చేస్తున్నారని ఋజువైన ముగ్గురు సిరియన్లలో ఒకరికి ఉరిశిక్షా మిగతావారికి యావజ్జీవ కారాగారం విధించబడింది.

బ్రిటిష్ అంతరిక్ష ప్రయోగాలు

వచ్చేఏడు తొలియత్నం

స్కూరీ బరో (ఇంగ్లండ్) అక్టో 14. అంతరిక్షంలోకి ఉపగ్రహం పంపటానికి బ్రిటన్ వచ్చేసంవత్సరం ప్రయత్నం చేస్తుందని బ్రిటిష్ శాస్త్రీయవ్యవహారాల మంత్రి వైకౌంట్ హైయిల్ షామ్, కన్సర్వేటివ్ పార్టీ వార్షిక మహాసభలో మాట్లాడుతూ వల్లడించారు.

అమెరికా స్కౌట్ రాకెట్ పద్ధతి ననుసరించి బ్రిటన్ వచ్చేసంవత్సరం మూడు ప్రయోగాలు చేస్తుందన్నారు.

జనరల్ డిగాల్ ఆల్జీరియా విధానానికి వ్యతిరేకత

దేశవ్యాప్తంగా ఉద్యమం లేపాలని మాజీ గవర్నర్ జనరల్ సూస్టెలీ సన్నాహం

పారిస్, అక్టోబరు 16: ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డీగాల్ ఆల్జీరియా విధానానికి వ్యతిరేకతను దేశవ్యాప్తంగా సంఘటితపరచడానికి, ఒకప్పుడు డీగాల్‌కు కుడిభుజంగా వుండిన జాక్‌సూస్టెలీ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. వచ్చే వారం ఇది కార్యరూపం దాల్చగలదట.

సూస్టెలీ ఇదివరలో ఆల్జీరియా గవర్నర్ జనరల్‌గా పని చేసి బర్తరఫ్ అయ్యారు. గాలిస్టు యూనియన్‌నుంచి కూడా బహిష్కరించబడ్డారు.

వచ్చే బుధవారమునాడు విలేఖరుల గోష్ఠిని ఈయన ఏర్పాటు చేయబోతున్నారు. ఫ్రాన్సుతో ఆల్జీరియాను కలిపివేయాలనే ఒక ఉద్యమం గురించి ఈయన ఆ సందర్భంలో ప్రకటిస్తారని భావిస్తున్నారు. 1958 లో జనరల్ డీగాల్ అధికారం స్వీకరించటానికి మునుపు విలేఖరుల గోష్ఠిని ఏర్పాటు చేసిన హోటల్‌లోనే ఈయన కూడా తమ గోష్ఠిని ఏర్పాటు చేస్తున్నారు. మితవాదుల, మధ్యతరగతివాదుల కలయికను సూస్టెలీ ఆహ్వానిస్తారని, వేరేపార్టీ పెట్టబోరని రాజకీయవర్గాలు విశ్వసిస్తున్నవి. కొన్ని రాజకీయ పక్షాల అండ సంపాదించటానికి సూస్టెలీ ఈ విధంగా తాత్రియ పడుతున్నారని తెలుస్తున్నది

ఫ్రాన్సును చిన్న రాష్ట్రాలుగా విభజించాలని, వాటిల్లో ఆల్జీరియాకూడ ఒకటి కావాలనీ, సూస్టెలీ ఇదివరకు లయన్స్ ఫెడరేషన్ అనే సంస్థకు సూచించారు. ఉత్తర అట్లాంటిక్ సైన్యాల విలీనాన్ని కూడా బలపరచారు

ఆల్జీరియాలో తిరిగి శ్వేత జాతివారు ఆందోళన ప్రారంభించేట్లున్నారు. అపలు ఫ్రాన్సులోనో, ఆల్జీరియాసురించి ఉగ్రకోటు ప్రజలే సూచనలున్నాయి. ఈ పరిస్థితులలో సూస్టెలీ క్రొత్తగా హడావిడి చేస్తున్నారు.

సమితి సర్వసభ్య సమావేశం డిసెంబరులో పూర్తి కానున్నది. ఆ పిదప ఆల్జీరియా విషయమై డీగాల్ మరో ప్రయత్నం చేయవచ్చునని రాజకీయ విమర్శకులు భావిస్తున్నారు. ఈవిడాది ఆఖరులోగా ఆల్జీరియాకు మరోసారి వెళ్ళి రావాలని కూడా డీగాల్ అనుకుంటున్నట్లు పదింతులు బయలుదేరాయి.

చీరాల విద్యార్థుల సమ్మె విరమణ

కళాశాలకు దాతల విరాళం ఫలితం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 14: గుంటూరు జిల్లా, చీరాలలోని వి. ఆర్ ఎస్. కళాశాల విద్యార్థులు లేబొరేటరీ పరికరాలకోసం ఫలహారశాల కోసం చేస్తున్న ఆందోళన ఇద్దరు దాతలను ఆకర్షించి వారు కళాశాలకువెళ్ళి చెరో పదివేల రూపాయల విరాళము వాగ్దానముచేసి వచ్చారు.

లేబొరేటరీ, ఫలహారశాలవిర్పాటును వెంటనే కోరుతూ 850 విద్యార్థులలో దాదాపు 400 మంది తరగతులకు హాజరు కావటం మానుకున్నట్లు ఇక్కడికి అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

తమ కోర్కెలను నెరవేర్చకపోతే సమ్మె నిరవధికముగా జరుగుతుందని కళాశాల అధికారులకు తెలియబర్చారు.

కాని శ్రీ వి. రామయ్యశాస్త్రి, శ్రీ వై. రంగనాయకులు వచ్చి చెరో 10 వేల విరాళము ప్రకటించటంతో గమ్మత్తుగా ప్రతిష్టంభన తొలగిపోయింది.

ధాత్రాలయం విషయంలో విశ్వవిద్యాలయ విరాళాల సంఘం వారిని కోరుతామని అధికార్లు హామీ ఇచ్చారు. తమ కృషి ఫలించినందున విద్యార్థులు తరగతులకు హాజరయ్యారు.

ఈ శాంతియుత ఆందోళనను కళాశాల విద్యార్థి సమాఖ్య, కళాశాల యూనియన్ కలిసి నిర్వహించాయి

పెదపాడు ఫిర్కాలో గాలివాన పరిపెర్లకు నష్టం

మామూన్ జంక్షన్, అక్టోబర్ 15. ఈ ఫిర్కాలో నిన్న సాయంత్రం గాలిలో 1 గుక్క వర్షం కురిసింది. అంగుబలం బాగా పెరిగిన పొట్టలో ఉన్న వరిపైరులన్నీ నేలమట్టం అయ్యాయి. వర్షాలులేక మొన్నటి వరకు దెబ్బతిన్న పైరులకు మరల ఈవర్షం వాటిల్లినందుకు రైతులు ఆందోళన చెందుతున్నారు. (స్వ. వి.)

హైదరాబాద్ ఋణ తీర్మానం

న్యూఢిల్లీ, అక్టోబరు 16: 1955-60 సంవత్సరం 2¼% హైదరాబాద్ సైన్యం (ప్రభుత్వం ఉస్మానియా పక్కాలో చేసిన 2¼% ఋణం) ఋణమును నవంబరు 1 వ తేదీన తిర్గవలసి వుంది. అక్టోబరు 24 నుండి సెక్యూరిటీలను ప్రజా ఋణ కార్యాలయములో గాని పట్టణ పెల్లింపు నమోదు అయిన హైదరాబాద్ స్టేటు బ్యాంకు, లేదా ఖజానాలలోగాని దాఖలుచేసి ఋణము వాపసు తీసుకోవచ్చునని ఆర్థిక శాఖవారు ఋణదాతలకు తెలియ బరుస్తూ ఒక ప్రకటన చేశారు.

హైదరాబాదు కార్పొరేషన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

24 న ప్రత్యేక సమావేశం

హైదరాబాద్, అక్టోబర్ 16: బైలాలను తిరుగు చేయుటకు సెప్టెంబరు 12 వ తేదీ సమావేశంలో స్థాయిసంఘం ఎన్నిక సంఘం ఏర్పాటు తీదిరర అంశాలపై జరిగిన నిర్ణయాలను ధృవపరచుటకు అక్టోబరు 24 వ తేదీన హైదరాబాద్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశమును ఏర్పాటు చేయవలసిందిగా 20 మంది సభ్యులు సంతకాలతో మేయరుకు నోటీసు పంపారు.

జామీనుమీద బ్యాంకు ఉద్యోగి విడుదల

మద్రాసు, అక్టోబర్ 16: ద్రవ్యగుర్వివియోగ నేరమునకు కొద్ది రోజుల క్రితము అరెస్టు చేయబడిన స్టేటుబ్యాంకు సైదాపేట బ్రాంచి ఉద్యోగి శ్రీ ఎల్. ఎస్. ఎస్. రాజగోపాల్‌ను జామీను మీద విడుదల చేశారు.

స్కందషష్ఠి మహోత్సవం

మద్రాసు, అక్టోబర్ 17 చెన్నపట్నం, పాతాళాకలి పేట బసవయ్యవీధిలోని కపిలవినాయక దేవస్థానములో అక్టోబరు 20నుంచి మొదలు 27వరకు షష్ఠిమహోత్సవం సందర్భమువలెనొప్పుచు జరుగుతుంది. 26 వ తేదీన శ్రీ శివసుబ్రహ్మణ్యస్వామికి కల్యాణము 27 వ తేదీన కాలాంకారము జరుగుతుంది.

సంపూర్ణానంద్ రాజీనామా ఆమోదించడం ఖాయమే

ఢిల్లీచర్చలధోరణి: యు. పి. ముఖ్యమంత్రిగా ఎవరిని నిర్ణయించాలని ఆలోచన

న్యూఢిల్లీ, అక్టోబరు 16 ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ రాజీనామా చేయటానికి, రేపు ఇక్కడ సమావేశం అవుతున్న కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు అంగీకరించటం జరిగితే, ఆయన తరువాత ముఖ్యమంత్రి ఎవరు అవుతారు? అనే అంశాన్నిగురించి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం నూతన అధ్యక్షుడు శ్రీ చంద్రభానుగుప్తా, నేడిక్కడ కాంగ్రెస్ అధిష్ఠానవర్గ సభ్యులతో చర్చించినట్లు తెలుస్తున్నది. డా. సంపూర్ణానంద్ రాజీనామా అధిష్ఠానవర్గం ఆమోదించటం దాదాపు ఖాయమనే కాంగ్రెస్ వర్గాలవారు భావిస్తున్నారు.

శ్రీ గుప్తా అధిష్ఠానవర్గ సభ్యులతో చాలాసార్లు సమాలోచనలు జరిపారు.

తాను రాజీనామా చేయటానికి అనుమతించాలని డా. సంపూర్ణానంద్ గట్టిగా పట్టుపడుతున్నందువల్ల ఈ వ్యవహారాన్ని గురించి చర్చలు జరపటం కోసం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి ఇక్కడికి పిలిపించారు.

శ్రీ గుప్తా, కేంద్రహోంమంత్రి పండిత్ గోవిందవల్లభ పంత్‌ను కలుసుకొని రెండుగంటలసేపు చర్చలు జరిపారు. తరువాత, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీ షాదీలాల్, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ గార్లతో కూడా సంప్రదింపులు జరిపారు.

ఆయన రేపు ప్రధాన మంత్రిని కూడా కలుసుకుంటున్నారు.

బోర్డు సమావేశంలో పాల్గొనటానికి ఇక్కడికి ఆహ్వానించబడిన డా. సంపూర్ణానంద్, తమకు పేరే పనులన్నందువల్ల ఈ సమావేశంలో పాల్గొనజాలనని చెప్పినట్లు తెలుస్తున్నది.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. వి. గుప్తా, ఈ చర్చల అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ డా. సంపూర్ణానంద్ రాజీనామా వ్యవహారంపై తాను చెప్పవలసిందేమీ లేదన్నారు అది కేవలం ముఖ్యమంత్రికి సంబంధించిన విషయమన్నారు

"డా. సంపూర్ణానంద్ గనుక రాజీనామా చేసేటట్లయితే ముఖ్యమంత్రిగా మీరు ఎవరిని కోరుకుంటున్నారు?" అన్న ప్రశ్నకు సమాధానంగా కాసేపటి నుంచి గాని, బయటినుంచి గాని ఎవరు వచ్చినా సంతోషమేనని శ్రీ చంద్రభానుగుప్తా చెప్పారు. అయితే ఆ వచ్చేవారు కాంగ్రెసుసంస్థను పటిష్టం చేయగలవారుగా మాత్రం ఉండవలసి ఉంటుందన్నారు.

తరువాత కొంతసేపటికి అధిష్ఠానవర్గం ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి విషయంలో వివిధవర్గాలనుంచి అనేక పేర్లు ప్రతిపాదించబడుతున్నాయనీ, ఒక నిర్ణయం తీసుకునేముందు ఈ అంశాన్ని చాలా జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉంటుందనీ తెలియజేశారు

నైతిక ఎలువల పునరుద్ధరణ!

న్యూఢిల్లీ, అక్టోబరు 16. నైతిక-ఆధ్యాత్మిక జీవితి విలువల నభివృద్ధి చేసేందుకు భారత సాధుసమాజ్ జీవ్యాప్తంగా ఒక ఉద్యమాన్ని నడిపించబోతోన్నది.

నవంబరు 5 వ తేదీనుండి 13 వ తేదీ వరకుగల "సదాచారవారం"లో న్యూఢిల్లీ నుండి ఈ ఉద్యమం ఉదయిస్తుంది.

ఆల్జీరియా యుద్ధంలో చైనా, రష్యాల జోక్యం

టునీషియాఅధ్యక్షుని హెచ్చరిక

ట్యునిస్, అక్టోబరు 16: ఆల్జీరియా యుద్ధంలో జోక్యం చేసుకోవటానికి చైనా, రష్యాలు సిద్ధపడుతున్నవనీ, పాశ్చాత్యరాజ్యాలు సత్వరచర్యలు తీసుకొని పరిస్థితి విషమించకుండా జాగ్రత్త వహించాలనీ, ట్యునీషియా అధ్యక్షుడు బూర్జిబా నేడొక గోష్ఠి సందర్భంలో సూచించారు.

"ఫ్రికా యూనిక్" అనే పత్రికతో ఈ గోష్ఠి జరిగింది చైనా, రష్యాలు, ఆల్జీరియన్లను బలపరచటానికి చాలా దూరం వరకు వెడుతున్నవని, అందుకు ఆధారాలకు తగు కక్ష్యలు కూడా కలవని శ్రీ బూర్జిబా హెచ్చరించారు ఉత్తర అట్లాంటిక్ సంధి రాజ్యాలు ఫ్రెంచిప్రజల అభిప్రాయాన్ని యుద్ధ విరమణకు సుముఖంగా మార్చటానికి ప్రయత్నించాలని కోరారు.

16 మంది విప్లవ కారుల హత్య

ఆల్జీర్స్, అక్టోబర్ 16. ఫ్రెంచి భద్రతా దళాలు ఆరిస్ పర్వతప్రాంతంలో పెద్దఎత్తున జరిపినచర్యల ఫలితంగా 160 మంది విప్లవకారులు మరణించారు. మరో 42 మంది ఇక పోరాడే శక్తిని కోల్పోయారు. కొన్నాళ్లుగా ఇక్కడ అతి భీకరమైన పోరాటం సాగుతున్నది. అయితే ఫ్రెంచి సైనిక కార్యాలయం నష్టం వివరాలను తెలుపలేదు.

తాతా-మెర్సిడీస్-బెంజ్

అదృష్టమునకు చిహ్నమైన తార

ఎక్కువ ధనము ఆర్జిస్తోంది...

తాతా మెర్సిడీస్-బెంజ్ ఓవరు పెట్రోలుఖర్చుపుస్తకాన్ని సింహావలోకనంచేసినప్పుడు, ఆయన ఎంతో మక్కువతో ఆశ్చర్యపోయాడు ఎక్కువమైలు పడచింది, ఎక్కువ ట్రిప్పులు తిరిగింది, ఎక్కువ ధనమును ఆర్జించింది - వీటన్నిటి మూలంగా ఆయన ఆదాయం పెరిగిందన్నమాట

యీ పెట్రోలు పుస్తకం మూలంగా తెలిసుకోవలసింది యింకొకటివుంది తాతా-మెర్సిడీస్-బెంజ్ ఓవరు, తక్కువ పెట్రోలు, తక్కువ ఆయిలు, తక్కువ పార్టు క్లీనింగ్, తక్కువ రిపేరీలు అయి, వాటిమీద అంగారకాలు కూడా తక్కువ వసూలించిందని, కెలుపుతున్నాడు మళ్ళీ ఆలస్యమే అంటే ఆయన పెట్టుబడి మీద, ఎక్కువ రాబడి కలుగుతోందన్నమాట ఏర్పడ్డితో తూచిన, పెట్రోలు పుస్తకం మూలంగా తేలింది తాతా-మెర్సిడీస్ బెంజ్ ఎల్లప్పుడూ అన్నిటికంటే మేలైనదని.

తాతా-మెర్సిడీస్-బెంజ్

తాతా ఇంజనీరింగ్ అండ్ లోకోమోటివ్ కంపెనీ, లిమిటెడ్, ఆటోమొబైల్ విభాగము: 148, మహాత్మా గాంధీ రోడ్డు, బొంబాయి - 1.

Y 492 TEC

దీపావళి శుభసమయమున మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు అభివందనములు

నూతనోత్సాహానికి, మరులుగొలుపు పరిమళానికి

అశోకా రాయల్‌టాల్క్ పౌడర్ డీలక్స్

పేరాది సిద్ధికాలు. సౌందర్యవతుల ఆపూర్వమైన రాయల్ టాల్క్ పౌడరు, డీలక్స్‌నే ఉపయోగింపండి. వారి సౌందర్యమును పెంపొందించి కాపాడుతుంది

6P

విజయా కెమికల్స్ . . . . . మద్రాసు-7.

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లి॥

(స్థాపితం: 1911 డిసెంబరు)

ఇండియన్ జాయింట్ స్టాక్ బ్యాంకులలోకెల్ల పెద్దది.

హెడ్ ఆఫీసు: మహాత్మాగాంధీ రోడ్, ఫోర్టు, బొంబాయి-1.

	రు.
అమమకంచి మూలధనం	6,30,00,000
రక్షణనిధి రకం	5,77,50,000
డిబెంచర్ల రకం	3,15,00,000
రిజర్వు ఫండ్, ఇతర రిజర్వులు	4,06,58,000
30-6 1960 నాటికి డిపాజిట్లు	150,67,10,634

డైరెక్టర్లు:

శ్రీ సర్ హోమి మోడి కె బి ఇ (చేర్మెన్)
శ్రీ కువర్‌జి హార్కిసన్‌జీ భాయ్ (వైస్ చేర్మెన్)
శ్రీ ధరంసీ మూల్‌రాజ్ ఖటావ్
శ్రీ పి. పి. వాడియా, శ్రీ చిమన్‌లాల్ జాపాలాల్ పరేఖ్
సర్ జంషెట్‌జీ జీజీభాయ్ (బారెనెట్)
హిస్ హైనెస్ సర్ జీవాజీరావు మాధవ్‌రావు సింధియా, జి సి ఎస్. ఐ. జి సి ఐ ఇ.
శ్రీ జయకృష్ణ హరివల్లభదాస్
శ్రీ షియవాక్స్ పోరాబ్జీ బందిత.

158, మౌంట్‌రోడ్, మద్రాసు-2 అడిసన్ బిల్డింగ్స్‌నందలి మా యోర్కండిషన్డ్ బ్రాంచీలో సేఫ్ డిపాజిట్ లాకర్లు గలవు.

ఇండియా, పాకిస్తాన్, బర్మాలలోని ప్రధాన వ్యాపార కేంద్రములన్నింటిలో బ్రాంచీలు, సేఫ్ ఆఫీసులు గలవు.

లండన్ బ్రాంచి 159, ఫెన్‌చర్చిస్ట్రీట్, లండన్, ఇ. సి. 3.

న్యూయార్కు ఏజెంట్లు: మార్టిన్ గారంటీ ట్రస్టు కంపెనీ, న్యూయార్క్, చేజ్ మన్‌హాటన్ బ్యాంకు.

ఎన్. కే. కరంజియా, జనరల్ మేనేజరు.

SISTAS. CB 14

గంటల పంచాంగం

శార్వరినామసంవత్సరం ఆశ్వయుజమాసం శుక్లపక్షం తిథి 19గం॥ వరకు అక్టోబర్ 18 మంగళవారం సూ॥ త్రయోదశి సా. 7-12 ఉత్తర పళ్గుణి రా. 11-6 శేష వర్జ్యం 7-28 తు. బు॥ చతుర్థశి అక్టోబర్ 19 బుధవారం బు॥ చతుర్థశి సా. 6-40 హస్త రా 11-7 వర్జ్యం ఉ. 7-80 ల 9-6 తు.

ఆంధ్రపత్రిక

ఒకటోతేదీ మొదలుకొని
నగదుకు తప్పకుండను మన సుకుంబరు గారు దా
కొంటుకు పని చేయుచుని
పత్రాలందు నగదుకొరకు ఇక్కడ. (మహాకాశకము)

శార్వరినామసంవత్సరం ఆశ్వయుజమాసం శుక్లపక్షం మంగళవారం

రాష్ట్ర తృతీయ ప్రణాళిక

తుట్టతుదకు ఆంధ్ర తృతీయ ప్రణాళిక స్థూల స్వరూపం ఎంతగా, ఏవిధంగా వుండేదీ నిర్ణయమైంది. మొదట 482 కోట్ల రూపాయల ఖర్చుతో ఈ ప్రణాళిక ముసాయిదాను రచించగా, దానిని 320-350 కోట్లకు మధ్యగా తగ్గించాలని ప్రణాళికాసంఘంవారు సూచించారు. కాని ఆ తర్వాత ఏమి అనుకున్నారో ఆమొత్తాన్ని 282 కోట్లకు తగ్గించారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలల్ల నేమి, లేక, ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేస్తున్నట్లు ప్రణాళికా సంఘం సభ్యులకే అనిపించడం వల్ల నేమి ఈ మొత్తాన్ని ఇప్పుడు 305 కోట్లకు పెంచడానికి అంగీకరించారు. అంటే, ఈ సంవత్సరం జులై నెలలో ప్రణాళికాసంఘం సూచించిన మొత్తంకన్నా ఇది దాదాపు 50 కోట్లు తక్కువగావున్నది. రాష్ట్ర ప్రభుత్వం అనుకున్నదానికన్నా సుమారు 100 కోట్లు తక్కువగా వున్నది. ఏమైనా ఆగస్టు సెప్టెంబర్లలో ఢిల్లీలో చర్చలుజరిగి, తేలిన మొత్తం కన్నా 23 కోట్లు అధికంగా వుంది. ఇంతవరకు ఇది సంతోషించదగిన విషయమే.

అయితే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ మొత్తాన్ని ఆయా కార్యక్రమాలకు కేటాయించడంలో పూర్వం చేసుకున్న నిర్ణయాలను పర్యాలోచన చేసుకోవలసిన అవసరం కలుగుతున్నది. అందుకు అనేక కారణాలు వున్నాయి. ఇప్పుడు ఈ 305 కోట్లలోను పూర్తి మొత్తము మూడో ప్రణాళికలో చేసే కొత్తపథకాలకు ఖర్చుకాదు. రెండో ప్రణాళికలో పూర్తి గాక మిగిలిన ప్రాజెక్టులకు దాదాపు ఈ మొత్తంలో 100 కోట్లయినా ఖర్చుపెట్టవలసి వుంటుంది. అందువల్ల కొత్త కార్యక్రమాలకు, ప్రాజెక్టులకు, పథకాలకు ఇందులో మిగిలేది 205 కోట్లు మాత్రమే. ఈ మొత్తాన్ని అప్రధాన కార్యక్రమాలమీద ఖర్చుపెడితే ప్రణాళిక ప్రధాన జనమే వృథా అయిపోతుంది. కాబట్టి ఈ కేటాయింపుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా జాగ్రత్తను, రాష్ట్రం మరు గ్రామీణ అభివృద్ధి పద్ధతులను దృష్టిలో పెట్టుకు వ్యవహరించవలసివుంటుంది.

పూర్వం అనుకున్న ప్రకారం అయితే రాష్ట్ర ప్రభుత్వం [illegible] సౌకర్యాలు, విద్యుచ్ఛక్తి కార్యక్రమాలకు 200 కోట్లవరకు ఖర్చుపెట్టవలసి వుంటుంది. కాని ఇందులో ఎంత విద్యుదుత్పత్తికి ఖర్చు పెట్టేదీ, ఎంత నీటిపనర్లకు ఖర్చుపెట్టేది మాత్రం ఇదమిద్ధంగా తేలలేదు. ఒకవిధంగా ఆలోచిస్తే మన రాష్ట్రంలో ఇప్పుడు పెద్దనీటి పనర్ల నిర్మాణం కన్నా విద్యుదుత్పత్తి కార్యక్రమం ప్రధానమని తోస్తుంది. ఎందుచేతనంటే, విద్యుచ్ఛక్తిలేకపోతే, రాష్ట్రంలో పరిశ్రమలు పెంపొందడం కష్టం అవుతుంది. ఇప్పుడు విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో మనం మద్రాసు మొదలైన రాష్ట్రాలకన్నా ఎంతో వెనకబడివున్నాము. దీని వల్లనే మన అభివృద్ధిలోగూడా ఈ వెనుకబడినతనం కన్పిస్తున్నది. రాష్ట్రం సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్రంలో నిరుద్యోగం నివారణ కావాలన్నా, భూమిమీద ఆధారపడే వారి భారం తగ్గాలన్నా, పరిశ్రమలు అవసరం అవుతున్నాయి, అందుకు విద్యుచ్ఛక్తి అవసరంఅవుతున్నది. కనుక ఈ ప్రణాళికలో మనం పెద్ద నీటిపనర్ల మీద కన్నా విద్యుదుత్పత్తిమీద అధికంగా ధనాన్ని ఖర్చుపెట్ట వలసివుంటుంది.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి తర్వాత అతిముఖ్యమైన అవసరం రోడ్లు. ఈ రోడ్లు సరిగ్గాలేని కారణంచేత మనరాష్ట్రం వర్తకవాణిజ్యాలలో ఇతర రాష్ట్రాలకన్నా వెనకబడి వుంటున్నది. అంతేగాక రాష్ట్రంలో ఐకమత్యంకూడా భంగం అవుతున్నది. జనంలో అందరం ఒకటేనన్న భావం ఇంకా ప్రబలలేదంటే అందుకు రాకపోక సౌకర్యాలకు వీలుగా రహదార్లు లేకపోవడమే ప్రధాన కారణం. కాని మన ప్రణాళికలో ఇప్పుడు అనుకుంటున్నట్లు 200 కోట్ల రూపాయలు నీటిపారుదలకు, విద్యుచ్ఛక్తికి కేటాయించి వేస్తే, రోడ్ల నిర్మాణం మొదలైన ఇతర కార్యక్రమాలకు మిగిలేది అల్పంగా వుంటుంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు కేటాయించిన ధనాన్ని, జాగ్రత్తగా వినియోగించి, రాష్ట్రం అవసరాలను గుర్తెరిగి, ఆయా ప్రధానకార్యక్రమాలకు ఎంతెంత కేటాయించాలో సరిగ్గా నిర్ణయించుకోవలసి వుంటుంది.

పళ్లంరాజు విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

చేసిన కృషిని వివరించే అవకాశము వున్నదని శ్రీ పళ్లంరాజు జాబులుసూచించారు కూడా వారు ముప్పై రోజుల వ్యవధి ఇచ్చే అవకాశము వున్నదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలనుగూర్చి కూడా చర్చించే అవకాశము లేకపోలేదని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తోంది.

ఇచ్చిపుచ్చుకునే దోరణిలో ఆంధ్ర కాంగ్రెసులో ఐకమత్య సాధనకు తన సంపూర్ణ సహకారాన్ని ఇవ్వ సంసిద్ధముగా వున్నామని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి తన సహకారాన్ని ఏకీభావ సాధనకు అభ్యర్థిస్తూ పంపిన కబురు ముంత్రి శ్రీ పట్టాభి రామారావు గారి ద్వారా ప్రముఖ అభిజ్ఞవర్గాల ద్వారా తెలియవస్తోంది.

శ్రీ సంజీవరెడ్డి తన జాబులో అల్లూరి పల్లి దించిన పాశుపతాస్త్రమే పాశాలను పల్లి తీస్తూ తమ సహకారము తెప్పటం ఐకమత్య సాధనకు ఉపకరిస్తుందని కాని కొందరికి కాకరణాన్ని శ్రీ అల్లూరి కలుగచేస్తున్నందుకు సంతోషకరమని పరిశీలకులు పక్షపాతంగా లేక పరిశీలనలో పరిగణిస్తున్నప్పుడు పరిపక్వత్వానికి ప్రతి యత్నానికి హృదయపూర్వకముగా సహకారము ఇవ్వవలసిందేనని వ్రాశారట.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులోని కలతలను తగ్గించటానికి ఇచ్చిపుచ్చుకునే పద్ధతిని పరిష్కారాన్ని సాధించి తద్వారా ఆంధ్రప్రదేశ్ అభ్యుదయానికి తోడ్పడవలసిన సమయంలో శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారని అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

అంతే గాక ఈ మధ్య ఇక్కడ ఆంధ్ర కాంగ్రెసు జాబితాలలో జరిగిన సహకారాలు, ప్రకటనలు పత్రికా సమావేశాలు కూడా ఈ కలతలు తగ్గటానికి దోహదపడ్డాయని తెలుస్తోంది.

సింహావలోకనం ★ ★

వివిధ రాష్ట్రాలలో కాంగ్రెస్ చిక్కులు

శ్రీ మహేశ్ చంద్ర

మంగానే వుంది. ఇంగులో ఈ రెండు భాగాలకు అవినాభావసంబంధం వుంది. జాతీయజీవితానికి రాష్ట్ర కాంగ్రెసుపార్టీలను పదుపుకుంటూ పోలేదు. కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి శ్రద్ధలేదని, తగు నిశ్చయానికి రావడానికి తటపటాయిస్తున్నదనీ, కదలడానికి భయపడుతున్నదనే భావం సామాన్య ప్రజలకు కలిగినప్పుడు రాష్ట్రకాంగ్రెసు పార్టీలు బలహీనపడిపోగలవు.

* * *

ఇప్పుడు క్రమక్రమంగా గమనీయమైనదశ తలెత్తుతున్నది. కాంగ్రెసు సంస్థ త్వరలోనే వచ్చే ఎన్నికలకు ఆయత్తపడవలసివుంది. 1962 ఆరంభంలో పోలింగ్ జరుగుతుంది. కాని వచ్చే ఏడాది ఈ సమయానికే ఎన్నికల రంగస్థలం దాదాపు సిద్ధమైవుంటుంది. కాంగ్రెసు అధిష్ఠానవర్గం చురుకుగా ఉంటే ఓటర్ల తుది జాబితాలతయారు, నియోజకవర్గాల అభ్యర్థులకు పిలుపు వంటివి జరిగిపోతుంది.

ఈ ఎన్నికలను నిర్వహించవలసిన బాధ్యత కాంగ్రెసు సంఘాలకు వుంటుంది. కాని పదవీకాల పరిమితి రెండేళ్లు అయినప్పటికీ, పోలింగ్ దీటీ ముంగు ఇది పూర్తి కావున్నప్పటికీ, కాని పదవీకాలాన్ని ఎన్నికలు పూర్తిఅయేవరకు పొడిగించడం తథ్యం.

కనకనే అనేక రాష్ట్రాలలో ఇప్పుడున్న మంత్రులను పదవులనుంచేయాలన్నదంలోకంటే, పార్టీ అర్థవాదివర్గాలో అధిక్యం కలిగివుండాలనే ప్రయత్నాలు, వ్యూహాలు పెక్కు రాష్ట్రాలలో వివిధవర్గాలు పాగిస్తున్నవి. ఇంగులో మైసూరు మినహాయింపు అనాలి అక్కడ ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ జెట్టిని తొలగించాలన్న ప్రయత్నం కొనసాగుతున్నది.

ఎన్నికలకు ముందు ఈ కీలకమైన కాలంలో వివిధ రాష్ట్రాలలో ఇప్పుడున్న లేదా రూపొందుతున్న పరిస్థితులన్ని, సంస్థను కీలకంచేయడంలో వారి కీలకపట్ల కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి శ్రద్ధ కలదని తెలుపవచ్చు. వివిధవర్గాల మధ్య గట్టిగా పాతుకుపోయిన్ని ఎక్కడైతే కాంగ్రెసు అధిష్ఠానవర్గం పాధించలేకపోతున్నదో అక్కడ ప్రజాస్వామ్యాకర్షుల పరిణామాన్ని అది కోరుకున్నది. తద్వారా దక్షతి కలవారు అగ్రగాములుగా రూపొందడానికి వీలుంటుంది. అలాగే ముఖ్యమంత్రుల ప్రతిపత్తి భంగం కలిగించడానికి కూడా అది యిష్టపడదు. ఎందుచేతనంటే పార్టీ శ్రేయస్సుకు అర్థవాదివర్గంలో బలం ఎంతగా అవసరమో అవిచ్ఛిన్నమైన పాలనకూడా అంతగానే అవసరం కనక.

స్థూలమైన ఈ నిరయంతోచూస్తే, కాంగ్రెసు దృష్ట్యా అస్సాం, ఒరిస్సా, కేరళ రాష్ట్రాల సమస్యలు సమాంతరగానే దీనికిందకు రావు. అస్సాం కాంగ్రెసువాదుల మనస్సులలో ఏమి వున్నదో ఎవ్వరికీ తెలియదు. భాషాభిమానం ఇంకా వుంది. అస్సాంకు అవసరమైనది వైద్యుడుకాదు, శస్త్రకారుడు.

ఒరిస్సాలో కాంగ్రెసు ప్రమాదకరమైన చిక్కులలో వుంది. గణతంత్ర పరిషత్తుతో మిశ్రమసంబంధాన్ని కొనసాగించలేదు. తెగ్రతెంపులు చేసుకోలేదు. ఈ మిశ్రమ పాలన రాష్ట్ర కాంగ్రెసు శ్రేయస్సుకు విరుద్ధంగా వున్నమాట నిజం. దీనికి పదుద్దుకున్న ఒప్పందం ప్రకారం పరిషత్తుకు మూడు-సంఖ్యాక ప్రాంతాలలోవున్న నియోజకవర్గాలనుంచి దాని ప్రతినిధులను పోడించడానికి ప్రయత్నించకూడదు. కాని పరిషత్తుమాత్రం రాజకీయమైన పలుకుబడిని పెంచుకోకపోవడానే అంతే లేదు అందుకు అనువుగా పరిషత్తు తోడుధ్యనుకోపాలజిల్లాలలో తన ప్రాబల్యాన్ని జోప్పిస్తున్నది. పరిషత్తులో రెండు వర్గాలు వున్నాయి ఒకటి కాంగ్రెసుతో విలీనాన్ని కోరుతున్నది. అందులో మిశ్రమ మంత్రివర్గంలో పాగిపోవాలనే ప్రబోధం వుంది. కాని దాని ఫలితాలు కాంగ్రెసు నైతికబలాన్ని తగ్గిస్తున్నవి కనక నే ఈ మిశ్రమవిధానాలకు స్వస్తి చెప్పాలని కొందరు కోరుతున్నారు.

పోతే కేరళలో కొత్తఎన్నికల అనంతరం పరిస్థితి కీలకంగానే వుంది కమ్యూనిస్టులు ఇంకా చీలికలు తెచ్చిపెట్టగల పరిస్థితులను సృష్టించలేదుకనక అక్కడ ప్రజాసోషలిస్టులతో చేసుకున్న ఏర్పాటు సరిగానే సాగిపోతూవుంది. (స్టేట్స్‌మన్ సౌజన్యంతో.)

బొంబాయి బ్యాంకు వద్ద రు. 15 వేలచోరీ

4 గురి అరెస్టు

బొంబాయి, అక్టోబర్ 15: నిన్న బ్యాంకు సుమస్తావద్ద వున్న రు. 15 వేల అపహరించిన సందర్భంగా బొంబాయినగర పోలీసులు నేడు 4 గురిని అరెస్టు చేశారు. వాళ్లను పోలీసు నిర్బంధంలో ఉంచవలసిందిగా మెట్రోపాలిటన్ మజిస్ట్రేటు ఉత్తర్వు చేశారు.

ఆక్సిలాబ్ బ్యాంకు హెడ్ ఆఫీసు సుమస్తా డబ్బు డిపాజిట్ చేసేందుకు బ్రాంచి బ్యాంకు వెళ్లాడు. డబ్బు ఇవ్వడానికి కౌంటర్ వద్ద వేచి వుండగా ఇద్దరు వచ్చి డబ్బు సంచిని లాక్కొని పారిపోయారని" పోలీసులు కోర్టులో చెప్పారు. అపహరించబడిన డబ్బు మాత్రము పోలీసులకు దొరకలేదు.

లండన్, అక్టోబర్ 18: పార్లమెంటులోని లేబర్ పార్టీ అంతరంగికి కార్యవర్గ సభ్యత్వానికి శ్రీ అంథోనీ గ్రీన్‌ఉడి నేటిరాత్రి రాజీనామా చేశారు.

మద్యనిషేధాన్ని మార్చడమో లేదా పూర్తిగా రద్దుచేయడమో అవసరం

హైకోర్టు న్యాయమూర్తి బసిరెడ్డి హెచ్చరిక: ఉన్నతాధికార సంఘాన్ని వేయాలని సూచన

(స్వకీయ విలేఖరి)

వాత్తేరు, అక్టోబరు 17: "మద్యనిషేధ చట్టం అమలు చాలా మందకొడిగా వున్నది. పైగా సమాజంపై అవాంఛనీయమైన ఫలితాలు కనుపిస్తున్నాయి. కనుక దీన్ని మార్చనయినా మార్చాలి. లేదా రద్దయినా చేయాలి. ఈ విషయాలన్నీ పరిశీలించేందుకు ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించటం సమంజసం" అని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. బసిరెడ్డి భారతీయ శిక్షాస్మృతి శత వార్షికోత్సవం ప్రారంభిస్తూ సూచించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ న్యాయశాస్త్రసంఘం అధ్యక్షత వహించి జరిగింది. శ్రీ పంకజాక్షమన్ అధ్యక్షత వహించారు. సుప్రీంకోర్టు, ఆంధ్ర మద్రాసు, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు, తదితర ప్రముఖుల కుశల సందేశాలు చదువబడినవి.

శ్రీ బసిరెడ్డి ఇలా ప్రసంగించారు. "అఖిలభారత ప్రాతిపదికపై ఈ సమస్యకు సరైనది కేవలం మద్యనిషేధ చట్టం ఏటా దాదాపు 4 లక్షలదాకా తేలుతోంది. ఇందులో నేరస్థులు అంతా పేదవర్గాలకు చెందినవారే. ధనికులు కన్పించటమే లేదు."

మరణశిక్ష రద్దుకు అదను రాలేదు

"మరణశిక్ష రద్దుకు మనదేశంలో సమయం ఇంకా రాలేదు. మరణశిక్ష విధించబడినవారు హైకోర్టు ప్రత్యేక అనుమతి లేకుండానే సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకునే వీలుండాలి. ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టుకు నివేదించబడిన 41 కేసులలో 20 మందిమాత్రమే ఏటా ఉరికంబం ఎక్కుతున్నారు. కపట సాక్షులు పెరిగిపోవుటే న్యాయమూర్తులు, మరణశిక్ష విధించటానికి మనసు రాక న్యాయమూర్తులు పదవులలో ఉండరాదు. వారు రాజీనామా చేయటం మంచిది."

"ఇక అబద్ధాలు, తప్పుడు సాక్ష్యాలు, ఇచ్చేవారు వున్నారు. ఈ మన దేశంలో బాగా ప్రబలి పోతుకు పోతున్నది. హైకోర్టులో పోలీసు దరఖాస్తులు, అపిడవిట్లు దాఖలవుతున్నాయి. వాటిలో పేర్కొన్నవి చాలావరకు సరియైనవి; లేదా, మొత్తం అబద్ధం! వీటికి గట్టిశిక్ష ఏమీ పనిచుగడా అని వారిధైర్యం! కనుక న్యాయమూర్తులను, న్యాయస్థానాలను, నిందించి ప్రయోజనంలేదు."

శ్రీయుతులు కె. వి. రత్నం, వి. సూర్యనారాయణ, ప్రసంగించారు.

దొంగను పట్టుకున్న ఉపాధ్యాయిని

జిల్లా పోలీసు అధికారి ప్రశంసా పత్రం

అశోలా, అక్టోబర్ 15: ఒంటరిగా గత రాత్రి దొంగను పట్టుకొనడంలో అసాధారణ ధైర్య సాహసాలను ప్రదర్శించినందుకు స్థానిక ఉపాధ్యాయిని, కుమారి కమలాబాయికి జిల్లా పోలీసు సూపరింటెండెంటు ప్రశంసాపత్రాన్ని బహూకరించారు. కుమారి కమలాబాయి పారిపోతున్న దొంగను పెంబడించి గట్టిగా పట్టుకొన్నది. ఆమె పట్టునుండి విడిపించుకోవాలని దొంగ ప్రయత్నించాడు. కాని లాభంలేక పోయింది. ఇంతలో ఇరుగు పొరుగువాళ్ళు వచ్చి దొంగను పట్టుకున్నారు.

3 వ ప్రణాళికలో ఆహార ఉత్పత్తి పథకాలేవీ దెబ్బతినవు

శ్రీ శ్రీమన్నారాయణ్ హామీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 16: మూడవ ప్రణాళికలో ఆహార ధాన్యాల ఉత్పత్తికి నిర్దేశించిన లక్ష్యాలను గనుక సాధించే పక్షంలో దేశం ఆహార విషయంలో స్వయంపోషకమై వ్యక్తికి రోజుకు లభించే ధాన్యం 18 ఔన్సులకు హెచ్చుతుందని ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ నేడిక్కడ చెప్పుకొచ్చారు.

తగినంత ద్రవ్యం లభించని కారణంగా వ్యవసాయోత్పత్తికి సంబంధించిన యోగ్యమైన కార్యక్రమం ఏదీ నిలిచిపోవటానికి అనుమతించేదిలేదని ప్రణాళికా సంఘం కాలాను వ్యవసాయ కార్యకలాపాల బృందం సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ శ్రీమన్నారాయణ్ స్పష్టం చేశారు. రెండవ ప్రణాళికలో సు 820 కోట్లు కేటాయించిన వ్యవసాయానికి మూడవ ప్రణాళికలో సు. 635 కోట్లు కేటాయించబడిన-చిన్నట్లు అయిన తెలియజేశారు.

భారీ, మధ్య తరహా నీటి పనుల ప్రాజెక్టులకు రు. 650 కోట్లు కేటాయించబడ్డది. రైతులకు తగినంత మొత్తంలో ఎరువులను సప్లయి చేయటానికి వీలుగా ఎరువుల ఫ్యాక్టరీలు కొలకొల్పటం కోసం పారిశ్రామిక రంగంలో ప్రభుత్వ, వ్యాపార రంగాలు రెంటిలోను రు. 240 కోట్లు కేటాయించటం జరిగింది. వ్యవసాయోత్పత్తి లక్ష్యాలు, పశుసంపత్తి ఉత్పత్తి పథకాలు, భూసార రక్షణ, చిన్న నీటి పనులు, పశుపోషణ, పాడి పరిశ్రమ లాంటి సాంకేతిక కార్యక్రమాలు పరిశీలనకు ఈ బృందం మూడు ఉపసంఘాలను నియమించింది.

రూర్కెలా ఫ్యాక్టరీలో భారీ ఉక్కుగొట్టాల ఉత్పత్తి ప్రారంభం

విదేశీ ద్రవ్యం చాలా మిగిలే సూచన

రూర్కెలా, అక్టోబర్ 16:— రూర్కెలాలో 14 అంగుళాల వ్యాసంగల భారీ ఉక్కుగొట్టాల కర్మాగారంలో ప్రథమంగా నేటి ఉదయం ఉక్కుగొట్టాలు ఉత్పత్తి చేయడమైనది.

రు. 4 కోట్ల ఖర్చుతో 5 నెలల్లో ఈ కర్మాగారాన్ని నిర్మించారు. నెలకు 8600-నుండి 81 వేల టన్నులవరకు వివిధరకాల ఉక్కుగొట్టాలను ఉత్పత్తి చేసేందుకు వీలుగా ఈ కర్మాగారం నిర్మించబడినది. ఈ కర్మాగారంవల్ల విదేశీమారక ద్రవ్యం సుమారుగా మిగులుతుందని భావించారు.

రూర్కెలా ఉక్కు కర్మాగార స్థానిక డైరెక్టరుపదవినుండి విరమించిన శ్రీ యం. గణపతి జర్మన్ సంస్థలను ఇంజనీర్లు, కార్మికులను ప్రశంసించారు.

నేడు ఉత్పత్తి చేయబడిన గొట్టాల వ్యాసము 14 అంగుళాలు. ఈ కర్మాగారం గంటకు 60 నుండి 70 టన్నులవరకు యిలాంటి గొట్టాలు (పైపులు) ఉత్పత్తిచేస్తుంది. అన్నీ మౌలిక కర్మాగారానికి ఈ గొట్టాల అవసరమని తెలియజేస్తుంది.

లేఖలు:

ఆహారపదార్థాల కల్తీనేరాల సమస్యలు

ఆర్యా, చిరకాలమునుండి ఆంధ్రప్రదేశ్‌లో అన్ని పట్టణములలోను ప్రజలకు పబ్లిక్ సంస్థలకు, హాస్టలుల్కుకు, కాలేజీ హాస్టలుల్కుకు, రైల్వే కాంటీనులకు కడు జాగ్రత్తతో సరఫరాదారులు పాలు సప్లై చేయుచున్నారు. పాల సరఫరాదారులకు పట్టణములలోను, జిల్లాలలోను యూనియన్లు వున్నవి. ప్రదేశ్ పాల సరఫరాదారుల యూనియన్ కూడా నిర్మాణం చేయబడినది. పాలసరఫరాదారులు సప్లై చేసే పాలు ప్రజలు, పబ్లిక్ సంస్థలు, ప్రయివేటు సంస్థల కోరికపై వారు కోరిన వాణ్యంలో వుంటున్నవి. ఏవిధమైన ఫిర్యాదులు లేవు. కాని ఆహారపదార్థాల కల్తీనిరోధనచట్టం అనుసరించి మునిసిపల్ ఇన్‌స్పెక్టర్లు పాల శాంపిల్సు తీసి పాల సరఫరాదారులను అక్రమశీలులకు శిక్షలకు గురి చేయుచున్నారు.

పూర్తి అన్యాయం

ఆర్యా, ఆంధ్రప్రాంతి జిల్లాలలో కొన్నిచోట్ల పాలలో నీరు కలిపినందుకు వందలకు వందలు జుల్మానాలు వేసినట్లు వార్తలు చూచితిమి. కల్తీ అనేది ఎవరము ప్రోత్సహించదలచినదికాదు. కూడా కూడా యిటువంటి కల్తీ వ్యాపారులను ప్రోత్సహించే తలంపు యింతమాత్రము లేదని స్పష్టపరచుచున్నారు.

మావుల జీవితాలను సర్వనాశనము చేయుచున్నటువంటి చట్టవిరుద్ధమైన వ్యాపారములు నడుపుచున్నవారు ఏదో కొలవకాతు అందులోనుండి ఎవరో ఒకరు చిక్కిన అది సామాన్యమైన జరిమానాలతో బయటపడుచుండు పాలలో నీరు కలిపినంత మాత్రాన వందలకువందలు జరిమానాలు వేసి పేద ప్రజలను పాల వ్యాపారులను శిక్షించడము కూడు అన్యాయోచితము. పాలవ్యాపారులు అధిక సంఖ్యలో అద్యాపంతులైనందుకు తగు చాతుర్యము వారిలో లేనందుకు ఇన్నేసి వందల జరిమానాలు కట్టవలసివచ్చినా జీవితమే దుర్భరమై నిత్యజీవనపోరాటాన్ని పాటుపడుచున్న పేద పాల వ్యాపారులందు కనుకరించి అధిక జుల్మానాలు వేయరని ఆశిస్తున్నాము. పాల వ్యాపారులలో కొందరు యిటువంటి అక్రమ ప్రవర్తనలను వదలుకొని సంఘమందు యాదవ జాతీయులను అపకీర్తిపాలు చేయక తాము తిమితో సాటివ్యాపారులను గౌరవమర్యాదలతో జీవించు అవకాశము పొందునట్లు ప్రభుత్వానికి ప్రార్థించుచున్నాము.

గడ్డం మల్లయ్య,
(యాదవ ప్రధాన కార్యదర్శి,
యాదవ మహాజన సమాజము,
సికింద్రాబాద్.)

* * *

వర్తకుల బాధలు

ఆర్యా, ఆహారపదార్థాల కల్తీ నిరోధకచట్టం అమలు జరుపుతున్న తీరు చూడగా, దానివల్ల ప్రజలకు కల్తీలేని సరకులు దొరకటలేకపోగా అమాయకులైన కొందరు వర్తకులను అనవసరముగా కష్టపెట్టినదిగావుంది. అక్షుప్రకారం నూనెలు, నెయ్యి, కాఫీపొడి, కందిపప్పు వగైరా సరకులు చిల్లరదుకాణములలో కాంపిలుతీసి రసాయనికపరీక్ష నిమిత్తం పంపుట జరుగుచున్నది. పరీక్షలో ఆ వస్తువులో కల్తీవున్నదని తేలినమాదటనే గాని కాంపిల్ తీసిన హోల్సుడి వర్తకులకుగాని, అమ్ముచున్న వర్తకులకుగాని అక్కల్తీసంగతి తెలియటంలేదు. ఇందువలన వుత్పత్తిదారులుకాని చిల్లర వర్తకులు కొందరు అనవసరముగా జరిమానాలు చెల్లించుకోవాల్సివస్తున్నది. కల్తీ యెవరుచేసినదీ తెలుసుకోకుండా ఎవరివద్ద కాంపిలుతీస్తే వారిని శిక్షించటం జరుగుతున్నది. మిల్లులలో తయారై బొంబాయి, మధ్యప్రదేశ్‌కు వస్తున్న రంగు పేయబడిన కందిపప్పుకు జరిమానాలు యిచ్చుట చేయటం జరుగుచున్నది. నేరము ఎవరు చేస్తే అందుకు తగినశిక్ష వారికిమాత్రమే విధించుట న్యాయము.

అక్షుయొక్క పేరుకు తగినట్లుగా కల్తీ జరుగుటకు వీలులేని పరిస్థితులను ప్రభుత్వమువారు కల్పించి కల్తీలను అపుట ధర్మము. అందువల్లనే వినస్తుతికి రంగు చేయాలని కోరుచున్నాను. అట్లుగాక అమాయకులైన కొందరు వర్తకులకే బాధించుట అన్యాయము.

కానిపేటి వెంకటేశ్వరరావు,
(జాయింటు సెక్రటరీ, విజయవాడ
కాఫీ రిటైలు కిరాణా అండ్ జనరల్ మర్చంటుల్సు అసోసియేషన్, విజయవాడ.)

* * *

హెడ్‌మాష్టర్లజీతాలతేడా

ఆర్యా, ఆంధ్ర ప్రభుత్వము వారు హైయర్ సెకండరీ స్కూళ్ళ హెడ్మాష్టర్ల జీతములు కనీస మొంటు వారికి 250-20-450-25-600 లును లోకల్ బోర్డుప్రయివేటుస్కూళ్ళ వారికి 250-10-300-20-500 లును స్కేళ్లను ఇచ్చియున్నారు. ఒకే అర్హతలకు అందరికీ ఒకే జీతములు ఇచ్చుచుండ వారి పనులలో తేడా ఎందుకు చూపించి వారో తెలియుటలేదు ఇది న్యాయమా? న్యాయము ప్రకారం స్కేళ్లలో తేడాలు లేవు. కావున తక్షణమే తేడాను తీసివేయగలందులకు కోరుచున్నాను.

నన్నపనేనిపేట కా. వెంకటరత్నం
(హెడ్‌మాష్టరు)

మిక్కీమౌసూ మిత్రులూ ★ వాల్ట్‌డిస్నీ



నిడుబోలులో సహకార రైస్ మిల్లు

ప్రభుత్వ అనుమతికై అభ్యర్థన

[స్వకీయ విలేఖరి]

నిడుబ్రోలు, అక్టోబరు 15 :—నిడుబ్రోలు క్రయ విక్రయ సహకార సంఘ యాజమాన్యాన ఒక రైస్ మిల్లును కటించి నడిపేందుకు అనుమతించవలసిందిగా సహకార సంఘాల రిజిస్ట్రారును కోరుతూ మహాజన సభలో తీర్మానం చేశారు. ఈ రైస్ మిల్ నిర్మాణానికీ, పని సాగించేందుకు సుమారు 2 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని, విద్యుచ్ఛక్తి ద్వారా నడిపే ఈ మిల్లులో గంటకు 1 కి 400 బస్తాల బియ్యం తయారు కాగలవని, దానికయ్యే మొత్తం ఖర్చులో సగం ప్రభుత్వం బిరాళంగాను సగం ఈ సంఘానికి అప్పుగాను యివ్వాలని కోరారు. సభ శ్రీ కొసరాజు వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతన జరిగింది.

వివిధ సంస్థలకు దిగువ ప్రతినిధులను ఎన్నుకొన్నారు. జిల్లా మార్కెటింగ్ సొసైటీకి శ్రీ మంతెన వెంకట్రామరాజు, కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు (తెనాలి)కు శ్రీ రావి అమరయ్య, మదరాసు ఫైర్ ఇన్సూరెన్సు కంపెనీకి శ్రీ నొగిశెట్టి లక్ష్మీనారాయణ, హైదరాబాద్ ఫైర్ ఇన్సూరెన్సు కంపెనీకి, శ్రీ పి. బి. పున్నయ్య, ఆంధ్ర కో-ఆపరేటివ్ యూనియన్ (రాజమండ్రి) కి ఆచార్య యన్. జి. రంగా, పొన్నూరు కోఆపరేటివ్ యూనియన్‌కు శ్రీ కొసరాజు వెంకటసుబ్బారావు, పొన్నూరు నిడుబ్రోలు కౌన్సిల్ సొసైటీకి శ్రీ ఆలపాటి వరదయ్యగారలు.

విశాఖ జిల్లాలో మిడతలదండు

తూర్పు గోదావరి వైపుకు తరిమివేత

విశాఖపట్టణం, అక్టోబరు 13 : మిడతలదండులు గుంటూరు, పూడి, కొట్టంలకు వచ్చాయి. వ్యవసాయ శాఖ వారు మెళ్ళన్న ను వీటి ఆచూకీ తీశారు. తూర్పు గోదావరిజిల్లాలోని తునితాలూకాకు పక్కనవున్న నరసపట్నం తాలూకా కొత్తూరువరకు వానిని తరిమికొట్టారు.

వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. సుబ్బరామ్‌ను ఆంధ్రపత్రిక వివేదించగా, ఈ మిడతలదండును నరసపట్నం తాలూకాలోని మన్నెపులుపేట, లింగంపేట గ్రామాలవరకు తరిమివేశామన్నారు.

నాదవరం గ్రామంవద్ద నుకొండేసిన మిడతలదండు మూడుగా చీలి నాదవరం, కొట్టపుట్ల, నరసపట్నం, ముంగళపూడి పైపులకు పగలువెళ్లాయి. మాతకేసి, మందుచల్లి వ్యవసాయ శాఖాధికారులు ఇవి ఎగిరిపోయేటట్టు చేశారు.

వాటివల్ల పంటలకు నష్టం స్వల్పమని కూడా ఆయన అన్నారు. కాకినాడలో సస్యరక్షణాధికారి శ్రీ జి.వి. జగన్నాథరావు, వ్యవసాయ శాఖాధికారి, బ్లాకు సిబ్బంది, రెవెన్యూ అధికారులు కలిసి మిడతల దండులను తూర్పుగోదావరి హద్దుల వెనక్కు తరిమివేశారు.

(స్వ. వి.)

ఎంపేడులో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటు

కాళహస్తి, అక్టోబరు 15: కాళహస్తి పంచాయతీ సమితి శ్రీ కన్నలిచిన్నరామరెడ్డి అధ్యక్షతన సమావేశమై పల్లంపేర్కు ఎంపేడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నెలకొల్పాలని తీర్మానించారు.

ఈ ఆరోగ్య కేంద్రస్థల నిర్ణయం సందర్భంలో పల్లంపేర్కు ఏర్పేడు, పేర్కారెడులు పెక్కుమంది సమితి కార్యాలయానికివచ్చారు. ఎంపేడు గ్రామస్థులు గడువులోపల బిరాళపు మొత్తాన్ని చెల్లించినందున అక్కడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పడాలని నిర్ణయించారు. అందుకు ఏర్పేడు గ్రామస్థులు అభ్యంతరంచెబుతూ తామే ముందుగా పడి వేలు చెల్లించినందున, నిబంధనల రీత్యా ముందు తీర్మానం రద్దు అయినందున తమ గ్రామంలో ఈ కేంద్రం ఏర్పరచాలని అక్షేపణ తెచ్చారు. దీనిని అధ్యక్షులు త్రోసివేశారు. దానిమీద కొందరు సభ్యులు వెళ్లిపోయారు. 55 మందిలోను 33 మంది తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశారు.

హరిప్రసాదరాయ వర్ధంతి

గుంటూరు, అక్టోబరు 15 : ఆంధ్ర పటపితామహుడు శ్రీ హరిప్రసాదరాయ 24వ వర్ధంతి ఉత్సవాలు ఆంధ్ర విజ్ఞాన లలితకళా పరిషత్తు ఆధ్వర్యాన ఏకాదండయ్య పంతులు హాలులో శ్రీ చోరగుడి దాశరథీరావు అధ్యక్షతను జరిగాయి. శ్రీయుతులు వడింపల్లి వరవింహరావు, విష్ణుభొట్ల సూర్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు.

అఖిలభారతీయ కళాభివర్ధిక ఆంధ్ర సంస్థ ఆధ్వర్యానకూడా మూడు రోజులు ఈవర్ధంతి ఉత్సవాలు శ్రీ హరిప్రసాద సంస్కృతి సదనంహాలులో వైభవంగా జరిగాయి. శ్రీ ఏకా ఆంజనేయులు వీనికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ మాధవపెద్ది హనుమంతరావు ఈసభకు అధ్యక్షతవహించారు.

గుంటూరు మధ్యవర్తిసంఘం వారి యాజమాన్యాన పాతగుంటూరులో మధ్యవర్తి సంఘ సుందరంలో అవధాని శిరోమణి శ్రీ కాళి కృష్ణ వాగ్వైభవ వారికి సన్మానం జరిగింది. శ్రీ మొగుళపల్లి హనుమంతరావు సభకు అధ్యక్షతవహించారు. ఆచార్యులవారు సంస్కృత భాషకుచేసినసేవను ప్రశంసించారు.

నెహ్రూ హత్యకు కుట్రకేసు :

మారుపేరుతో కాదుకొన్నానని ముద్దాయి సెగాల్ ఒప్పుకోలు

ప్రాసిక్యూషన్ తరఫు సాక్షుల విచారణ

అంబాలా, అక్టోబర్ 15: "మారుపేరుక్రింద ఒక కారును కొని, తరువాత అందుకు సంబంధించిన పత్రాలలో మోహిందర్ సింగ్ రాణా అనే కృత్రిమపేరుక్రింద సంతకము చేశాను. ప్రాసిక్యూషన్ కథనములోని ఈ భాగాన్ని ఒప్పుకుంటున్నాను" అని ముద్దాయి సెగాల్ నేడు అంబాలా సెషన్స్ కోర్టులో చెప్పాడు.

ప్రాసిక్యూషన్ కథనం : "అనుకున్న నేరాన్ని చేసేందుకు ముద్దాయిలు ఒక మారుపేరుక్రింద కారును కొన్నారు.

ఒక వేళ నేరములో కాగుచిక్కిపోతే వాళ్ళ పేర్లు, (గుర్తు) తెలియకుండా ఉంచేందుకు ముద్దాయిలు ముందు జాగ్రత్తలు తీసుకున్నారు."

"ఈ కేసు విచారణను త్వరగ ముగించేందుకు సాక్షుల విచారణ అనవసరము. గనుక పై సాక్షుల చేత సాక్ష్యము చెప్పించుటము విరమించుకోవలసిందిగా ప్రాసిక్యూషన్ వారికి ఆదేశించాలి" అని ముద్దాయి సెగాల్ విజ్ఞప్తిచేశాడు.

"ముద్దాయి మొదట కారు కొనుగోలు విషయము ఒప్పుకోవాలి. కోర్టులో క్రమంగా వాజ్మూలమియ్యాలి. అప్పుడు మాత్రమే అనవసరమని తోచిన సాక్షులను వదలివేస్తాము." అని పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ సర్దార్ బహదూర్ సింగ్ వాదించారు. ప్రధాని శ్రీ నెహ్రూ, తక్కిన ప్రభుత్వ ఉన్నత నాయకులకు ప్రాణహాని సంభవించబోతున్నదని హెచ్చరిక చేస్తూ 20-5-1958 న వ్రాశానని ముద్దాయి సెగాల్ నెబుతున్న జాబును అక్టోబర్ 19 న హాజరుపరచ వలసిందిగా జడ్జి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను ఆదేశించారు.

"ముద్దాయి జాబుకు సంబంధించిన పూర్తి వివరాలను తెనఆర్డీలో పేర్కొనలేదు. ఏమారుపేరుతో ఆజాబు వ్రాసింది కూడా తెల్పలేదు. జాబును కోర్టులో హాజరు పరుచవలెనని అడిగేముందు ముద్దాయి ఆ జాబును పొందివుండాలి." అని పబ్లిక్ ప్రాసిక్యూటరు ముద్దాయి అరీకి సమాధానంగా చెప్పారు.

జడ్జి : న్యూఢిల్లీలోని రహస్య సమాచారశాఖ కార్యాలయం డైరెక్టరుకు 20-5-58 న నీవు (ముద్దాయి) వ్రాసిన జాబులోని ఖచ్చితమైన వివరాలేమిటి ?

సెగాల్ : లూధియానాజిల్లా, ఖన్నా పోస్టాఫీసునుండి నెం॥ 208 జాబును 10-5-1958 తేదీతో ప్రభుత్వి రహస్య సమాచారశాఖ కార్యాలయం డైరక్టరుకు రిజిస్టరుచేశాను. దాని ప్రతిని దేశీయాంగ మంత్రికి పంపాను. నా పేరు, అడ్రసు అందులో తెల్పలేదు. సి. సి. సి. 0002 అనే కల్పిత పేరుతో ఆ జాబు వ్రాశాను. జాబు 10 నయా పైసల కవరులో వ్రాశాను. కవరు వెలుపలివైపు జాబువ్రాసేవారి అడ్రసుక్రింద కార్నెల్‌లోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలోని ఒక ఉపాధ్యాయుని పేరు వ్రాశాను. కాని ఆ పేరు మరచిపోయాను. నాయకులను చంపుటకు కుట్రపన్నినదీ లేనిదీ ఆ జాబులో వివరించేను.

ప. ప్రాసిక్యూటరు: దర్యాప్తు అధికారికి వ్రాస్తాను. అక్టోబర్ 19 న ఈ జాబును కోర్టులో హాజరుపరుస్తాను.

ప్రాసిక్యూషన్ తరఫు సాక్షి విచారణ జరుగుతుండగా "దర్యాప్తుకుసంబంధించిన కానిస్టేబిల్ మూలాలు గుర్తులు కోర్టులో ఉన్నాయి. సాక్షి పై తెనపలుకుబడిని (లేక అధికారాన్ని) కానిస్టేబిల్ విని యోగిస్తుండవచ్చు" అని ముద్దాయి సెగాల్ ఆరోపించాడు. ధరిమిలా కానిస్టేబుల్ ను కోర్టునుండి వెళ్ళిపోవలసిందని జడ్జి ఆదేశించారు.

ముద్దాయి సెగాల్ నేడు చాలా సంతోషంగా కోర్టు విచారణలో సహకరించాడు. తన తరఫు న్యాయవాది ప్రశ్నకు తానే ఆక్షేపణ తెల్పుతూ కోర్టులో ఉన్నవారిని నవ్వించాడు. న్యాయవాది ప్రాసిక్యూషన్ తరఫు సాక్షిని క్రాసుపరీక్షచేస్తూ ప్రశ్నించాడు. "ఈ ప్రశ్నను నేనే త్రోసిపుచ్చుతున్నాను" అని చెప్పాడు.

బహదూర్ సింగ్ సాక్షం

ప్రాసిక్యూషన్ తరఫు సాక్షి బహదూర్ సింగ్ (రాజస్థాన్ ప్రభుత్వ రవాణా సంస్థలోని బస్సుడ్రైవరు.) ఇలా సాక్ష్యమిచ్చాడు.

అప్రూవర్ జార్ సైల్ సింగ్‌తో నేను కలిశాను. 1958 జూన్‌లో నేను ఉంటున్న ఇంటిలో జార్ సైల్ సింగ్ చేరాడు. తనతో ఒక జాబుకూడా తీసుకవచ్చాడు. ఆ దినాల్లో జార్ సైల్ సింగ్ పిట్ మెహతాలోనిండ్ గోల్చావద్ద పని చేస్తుండేవాడు. పంజాబ్‌లో సుమారు పక్షంరోజులున్నాక జార్ సైల్ సింగ్ కైరూర్‌కు తిరిగివచ్చాడు. అతని వెంట ముద్దాయి సెగాల్ కూడా వచ్చాడు. వి. యల్. ఎ 2188 వాక్సహాల్ కారు కూడా వారి కుండేది. ఆ దినాల్లో ముద్దాయి సెగాల్‌ను స్నేహితుడు చేసుకున్నాను. పమ్మ, (వాభావ) ముకుంద్ సింగ్‌ను తనతో కలువమని సెగాల్ సలహా యిచ్చాడు. తరవద్ద దండిగా పెడితుపాకులు, పిస్తోలు, రివాల్వర్, చేతిబాంబులు ఉన్నవని, అవసరమైతే యింకా లేగలవని వాకు చెప్పాడు. దండిగా డబ్బు సమకూర్చుకు నేందుకువాళ్లు ధనికుల కొడుకులను ఎత్తుకుపోవడము, దోపిడీలు జరుపవలసివుందని చెప్పినాడు. ఇంకొక ముఖ్యమైన పనివుందని, అపని చేసిన తరువాతి అందరము పాకిస్తానుకు పోతామని నాకు చెప్పాడు. నేను అడిగిన మీదట పై విధంగా ముద్దాయి సెగాల్ చెప్పాడు. పార్టీలో చేరమని అప్రూవర్ జార్ సైల్ సింగ్ కూడా నాకు సలహా యిచ్చాడు. తివిపార్టీలో చేరి 4, 5 గురు ఉన్నారని సెగాల్ కూడా నాకు చెప్పినాడు.

ముకుంద్ సింగ్ తోకలిసి నేను వాళ్ళ పార్టీలో చేరేందుకు అంగీకరించాను. మేము చేయవలసిన ముఖ్యమైనపని ఏమిటో తెల్పమని సెగాల్‌ను అడిగాను. కాని తాను పరీక్షించినమీదట ఆ విషయము చెబుతానని సెగాల్ చెప్పినాడు.

దోపిడీలు చేసేందుకు తెగుస్థలాలను నిర్ణయించేందుకు వార్ భజన్ దాస్ ప్రాద్ తోకలిసి ముద్దాయి సెగాల్ కలకత్తాకు పోయివచ్చాడు. ధనికుల కొడుకులను ఎత్తుకుపోయేందుకు, దోపిడీలు జరిపేందుకు అనువైనస్థలాలను నిర్మాయించుకు సెందుకు జార్ సైల్ సింగ్ తో కలిసి ముద్దాయి సెగాల్ తనకారులో జైపూర్‌లో తిరిగేవాడు. తను అరెస్టు చేయబడితే మోహిందర్ సింగ్ రాణా అనే తన మారుపేరుక్రిందనే కారును అమ్మవలసిందిగా జార్ సైల్ సింగ్‌కు సెగాల్ చెప్పాడు. కలకత్తానుండి వచ్చిన పక్షంరోజుల్లోపల జైపూర్ పోలీసులు సెగాల్‌ను అరెస్టుచేశారు. అరెస్టయిన తరువాత కారు అమ్మమని సెగాల్ జార్ సైల్ సింగ్‌కు చెప్పాడు.

రసీదులో మోహిందర్ సింగ్ రాణా అని సంతకము చేయమని జార్ సైల్ నన్ను అడిగాడు. తరువాతి జార్ సైల్ సింగ్ రు 8 వేలకు కారును సీట్ కుషల్ చంద్‌కు అమ్మివేశాడు. కుషల్ చంద్ రు వందలు నగదు, రు 2500 కు 2 'చెక్కులు' ఇచ్చాడు. మారు పేరు క్రింద తన కారు నమోదు చేయబడిందని, కుషల్ చంద్‌కు తర్వాత తెలిసింది. గనుక 'చెక్కులకు' డబ్బు ఇవ్వవద్దని బ్యాంకు అధికారులకు తెల్పాడు. నన్ను కుట్రకేసులో పోలీసులు అరెస్టు చేయలేదు (అని సెగాల్ ప్రశ్నకు సమాధాన మిచ్చాడు)"

నేను ఇంకా ముగ్గురు సాక్షులు విచారించబడ్డారు. కోట్ హో గ్రామస్థుడు (రాజస్థాన్) లాభురామ్ ఆరోరా ఇలా చెప్పాడు: భారత పాకిస్తాన్ సరిహద్దు దాటుతుండగా ముద్దాయి సెగాల్ వద్ద నుండి గుంజుకున్న రూ 25 వేలు సెగాల్‌కు తిరిగి ఇచ్చివేయమని పంజాబ్ సింగ్ (రాయ్ సిక్కు) ను అడిగాను. అడబ్బు పాకిస్తాన్‌కు చెందినదని, భారత్ లోని ఒక అధికారికి ఇవ్వవలసి వున్నదని పంజాసింగ్‌కు చెప్పినాను."

లాభురామ్ ఆరోరా సాక్ష్యాన్ని కోధా గ్రామవాసి 'సంధా సింగ్' (ప్రాసిక్యూషన్ సాక్షి) బలపరచాడు.

మశూచి నిర్మూలన

భీమడోలు, పెంకుపాడు ప్రాంతాల్లో పథకం అమలు

(స్వకీయ విలేఖరి)

తాడేపల్లిగూడెం, అక్టోబరు 14: సుశూచి నిర్మూలన ప్రయోగ పథకానికి పశ్చిమగోదావరి జిల్లాలోని పెంటపాడులో జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపిరాజు ఈనెలలో ఐదవతేదీన ప్రారంభోత్సవం చేశారు. ఈపథకం అవశ్యకతను, దానిని ప్రజలు సమర్థించవలసిన అవసరాన్ని వివరించారు.

ఈపథకం అధ్యక్షతవహించిన జిల్లా కలెక్టరు శ్రీ వై. ఎం. ఖాన్ ఈ వ్యాధివల్ల జననష్టం హెచ్చుకాగలదని, దీని నిర్మూలన అత్యావసరమన్నారు.

అంతకుముందు పెంటపాడు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పసల సత్యనారాయణ సభికులకు స్వాగతం చెప్పారు. రాష్ట్ర ప్రజారోగ్యశాఖ డైరెక్టరు డా॥ సి. ఆర్. నాయుడు గత అయిదు శతాబ్దాలుగా ఈ వ్యాధి నిరోధం, నిర్మూలన ఎలా జరిగిందీ వివరించారు. ప్రాంతీయ డైరెక్టరు డా॥ కె. ఎం. బద్రుద్దీన్, జిల్లా ఆరోగ్యాధికారి శ్రీ ఎం. సి. అప్పారావు, అసిస్టెంటు డైరెక్టరు శ్రీ వి. ప్రహ్లాద్ ప్రభృతులు ఈ సందర్భంలో మాట్లాడారు. శ్రీయుతులు మళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ (ఎం.ఎల్.ఏ) జాయింటు కలక్టరు శ్రీ ఇ. జగన్నాథాచారి ప్రభృతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జిల్లా ఆరోగ్యాధికారి డా॥ జి. వి. రావు అభివందనాలు చెప్పారు.

భీమడోలు సమితిలో

భీమడోలు సమితిలోకూడా మశూచి నిర్మూలన పథకానికి ప్రారంభం జరిగింది. ఈ పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా అమలు జరుగుతున్నది.

హోవానా, అక్టోబర్ 13 : డా॥ కాస్త్రో ప్రభుత్వానికి వ్యతిరేకంగా విప్లవప్రతీకారచర్యలు సాగించినందుకు నేటి ఉదయం 8 మందిని కాల్చివేయవలసివున్నది. వీరిలో ఆంథోని జార్జా (అమెరికను) ఉన్నాడు.

మద్రాసుకు అమెరికా పతాక నౌక రాక

మధ్యప్రాచ్య నౌకాదళాధికారి జాక్సన్‌కు స్వాగతం

మద్రాసు, అక్టోబర్ 15: అమెరికన్ మధ్యప్రాచ్య నౌకాదళాధికారి రేర్-అడ్మిరల్ ఆండ్రూ మెక్‌బర్నీ జాక్సన్ నిన్న మద్రాసు వచ్చారు. ఆయన నగరంలో నాలుగు రోజులుంటారు.

అడ్మిరల్ జాక్సన్ పతాకనౌక, యు. ఎస్. ఎస్. గ్రీన్‌విచ్ బే 16 వ లేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు మద్రాసు రేవు చేరుతుంది.

అడ్మిరల్ జాక్సన్‌తోపాటు ఆయన సతీమణి కూడా వచ్చారు. మీనంబాకం విమానాశ్రయంవద్ద వీరికి మద్రాసులోని రెసిడెంటు నేవల్ ఆఫీసర్, కమాండర్ వి. ఎస్. సావ్నార్ దంపతులు, బేస్ కమాండర్ లెఫ్టినెంట్ కలనల్ జె. తాంప్సన్, వింగ్ కమాండర్ సి. బి. రాఘవేంద్ర (తాంబరం ఐ. ఎ ఎఫ్. కేంద్రం), ఢిల్లీలోని అమెరికా దౌత్యాలయంలో సైనిక సలహాదారు కెప్టెన్ జి. ఆర్. ఇగ్బర్, మద్రాసులో అమెరికన్ కౌన్సల్ జనరల్ డాక్టర్ తామస్ డబ్ల్యు. సెమున్సు, కౌన్సల్ ఏ. డి. మస్కాట్, యు. ఎస్. ఐ. ఎస్. ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ఆర్వల్ హాప్కిన్సు, శ్రీ సి. పి. రామపణిక్కర్ (చెంగల్పట్టు కలెక్టర్ తరఫున) స్వాగతమిచ్చారు.

గ్రీన్‌విచ్ బే నౌక మద్రాసులో రెండు రోజులు ఉంటుంది. ఈ నౌక ఇక్కడ ఉన్నంతకాలం ఇండియన్ ఆర్మీ సిబ్బందికీ, తదితర ప్రభుత్వ అధికారులకు అతిథిగా ఉంటుంది. ఈ నౌక 1945 లో నౌకాకళింగలో ప్రవేశించినవాటినుంచి పతాక నౌకగా విధి నిర్వహణ పర్యటనలలో ఉన్నది. 1949 లో మధ్యప్రాచ్య దళంలో ఇది చేరింది. ఇది గత సంవత్సరం సెప్టెంబరుసెలలో మద్రాసు వచ్చి వెళ్లింది.

అడ్మిరల్ జాక్సన్ అనేక దళాలకు వాయుకళ్వం వహించారు. అమెరికా అణుశక్తి కమిషన్‌లో కూడా పని చేశారు. కొరియా యుద్ధంలో 77 వ టాస్కుఫోర్సు కమాండర్ సిబ్బంది ముఖ్యాధికారిగా కూడా ఈయన పని చేశారు. రెండు స్వర్ణ నక్షత్రాల లీజియన్ ఆఫ్ మెరిట్, పతకం, డిస్టింగ్విష్డ్ ఫ్లయింగ్ క్రాస్ పతకం ఈయన పొందారు.

అడ్మిరల్ జాక్సన్ బృందంలో లెఫ్టినెంట్ కమాండర్ సి. డబ్ల్యు. వాకర్ దంపతులు, లెఫ్టినెంట్ కమాండర్ రెర్ట్ బార్కర్, లెఫ్టినెంట్ ఇ. ఆర్. యిక్కర్, లెఫ్టినెంట్ కె. సి. ఎత్రన్ ఉన్నారు. దౌత్యాలయ సైనికాధికారి ఇగ్బర్ట్, సహాయాధికారి రాల్ఫ్‌వుడ్ మొన్న మద్రాసు వచ్చారు.

హైదరాబాదు వార్తలు :

తూర్పుగోదావరిలో పొగాకు పంటకు దెబ్బ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, అక్టోబరు 15:—వర్షాభావం మూలంగా తూర్పు గోదావరిలో పొగాకు విత్తనాలు చల్లటం కొన్నిచోట్ల ఆలస్యమైనట్లు, ఏజన్సీ ప్రాంతంలో నారు బాగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది.

1960-61 తొలి అంచనా నివేదికను బట్టి పొగాకుపైరు పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాలలో ప్రాథమిక దశలో వున్నది. నెల్లూరు, కృష్ణా జిల్లాలలో పరిస్థితి అంచనా వేయటానికి అప్పుడే లక్షణం రాలేదనీ, ఇందుకు కారణం సాధారణంగా యీ జిల్లాలలో నారు పోయటం నవంబరు డిసెంబరు మాసాలలో జరగటం వల్ల నేనని తెలుస్తున్నది.

* * *

గత ఆగస్టు నెలాఖరు వరకు తయారు చేసిన నివేదిక ప్రకారం నాటుపైరు పరిస్థితి గుంటూరు జిల్లాలో తప్ప మొత్తం మీద అంతటా సంతృప్తికరంగానే వున్నది.

కృష్ణా, అనంతపురం, చిత్తూరు, గుంటూరు పశ్చిమ గోదావరి జిల్లాలలో ఈ పంటకు తగినంత వర్షంలేదని తెలుస్తున్నది. ఈ పంట క్రిందవున్న భూమి విస్తీర్ణం నిరుటిమీద పశ్చిమ గోదావరి, శ్రీకాకుళం జిల్లాలలో ఎక్కువగానూ, అనంతపురంలో తక్కువగానూ వుందని తెలుస్తోంది.

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు పశ్చిమ గోదావరులు, చిత్తూరు, నెజాబాదు జిల్లాలలో నెలకు ముఖ్యమైన పంట. రాష్ట్రంలోని పెక్కు జిల్లాలలో ముఖ్యంగా గుంటూరు, చిత్తూరు, అనంతపురములలో, వర్షాభావంవల్ల పంట దెబ్బతిన్నది.

* * *

వేరుశెనగ పంట మనరాష్ట్రంలో ముఖ్యంగా శ్రీకాకుళం, విశాఖపట్నం, కృష్ణా, గుంటూరు, కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, మహబూబునగరం, నల్గొండ, ఖమ్మంజిల్లాలలో పండుచుబడుతుంది. రాష్ట్రంలోని సగటు విస్తీర్ణంలో పై జిల్లాలలో ఈ పంటక్రింద వున్న భూమి విస్తీర్ణం 60 శాతం.

రాష్ట్రంలో వర్షాలు మొన్న మొన్నటి వరకు లేకపోవటం చేత వేరుశెనగ పంట పరిస్థితి మొత్తంమీద అసంతృప్తికరంగానే వున్నది. కొన్నిచోట్ల వర్షం ఆలస్యంగా పడటం, కొన్నిచోట్ల తగినంతగా పడకపోవటమో, ఈ రకంగా వుంది. చిత్తూరు, కర్నూలు, అనంతపురం, గుంటూరు, కరీంనగరం జిల్లాలలో పైరు వేయటం ఆలస్యంగా జరిగింది. దాని తరువాతనే వర్షాలు రానందున మొత్తం మీద అన్ని జిల్లాలలోనూ పండించే భూమి విస్తీర్ణం తక్కువగానే వున్నట్లు తెలుస్తున్నది. వర్షాభావం మూలంగా మెదక్, మహబూబునగరం, నల్గొండ, పశ్చిమగోదావరి ఖమ్మం జిల్లాలలోపంట బాగా పండదని తెలుస్తోంది. చిత్తూరు, నల్గొండ, ఖమ్మంజిల్లాలలో కొన్నిచోట్ల తెగుళ్ళ వల్ల కూడ దెబ్బతిన్నదట.

* * *

అఖిలభారత విద్య, వృత్తి సహాయ సంఘం అయిదవ వార్షిక మహాసభ అక్టోబరు 26 నుండి ఇక్కడ జరుగనుంది. గవర్నరు శ్రీ భీమసేన్ సాచార్ ప్రారంభించేస్తారు. ఈ మహాసభకు దేశం నలుమూలల నుంచి విద్యావేత్తలు, వృత్తి సాధన ప్రవీణులు, ఉద్యోగసాధన ఉద్యోగులు హాజరవుతారు. ఈసభ నిర్వహణకు శ్రీ గోపాలరావు ఎక్బోటే అధ్యక్షుడుగా ఒక ఆహ్వాన సంఘం ఏర్పాటు అయింది.

వెనుకబడినవారికి 60% ఉద్యోగాలు

భారతీయ ప్రతిభ పునరుద్ధరణకు లోహియా సూచన

హైదరాబాద్, అక్టోబర్ 12: స్త్రీలు, ఆదివాసులు, శూద్రులు, హరిజనులు, వెనుకబడిన తరగతులవారు పతనము అవటానికి కులవిధానమే ప్రధాన కారణమని సోషలిస్టు నాయకుడు డాక్టరు రాం మనోహర్ లోహియా చెప్పారు.

నేడు సోషలిస్టుపార్టీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడుతూ కులమువల్ల అవకాశాలు సన్నగిలి ప్రతిభకు ప్రాధాన్యములేకుండా పోతున్నదనీ అందువల్లనే భారతీయులు వెనుకబడి తిరుగుబాటిసత్యమునకు పాలు అయినారని డాక్టరు లోహియా అన్నారు.

భారతీయుల ప్రతిభ పునఃప్రతిష్ఠ కావాలంటే వెనుకబడివున్న నూటికి 90 మందికి ఉద్యోగాలలోను, అధికార పదవులలోను 60% పుండాలని డాక్టరు లోహియా చెప్పారు.

స్వర్గీయ అచ్చయ్యారావు: పిఠాపురంలో సంతాపసభ

కాకినాడ, అక్టోబరు 15: మొన్న సాయంకాలం పిఠాపురంలో తాలూకా కాంగ్రెసుకమిటీ ఆధ్వర్యాన శ్రీ రావు అచ్చయ్యారావు మరణ సందర్భంలో సంతాపసభ జరిగింది. సభకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీశాఖమంత్రి శ్రీ మల్లిపూడి పల్నీరరాజు అధ్యక్షతవహించారు. శ్రీ చెరుకువాడ వెంకటరత్నం, స్వర్గీయ రావు అచ్చయ్యారావు త్యాగశీలతకు, దేశభక్తికీ, జోహారులర్పించారు. శ్రీయుతులు తోటరామస్వామి (జిల్లాపరిషత్తు అధ్యక్షులు), రుద్రరాజు రామలింగరాజు (ఎం. ఎల్. సి) రావు బుగ్గారావు, ఏచూరి సూర్యనారాయణ, చల్లా నారాయణమూర్తి, రాయుడు సూర్యనారాయణ, తిణికెళ్ల సత్యనారాయణ ప్రభృతులు స్వర్గీయ అచ్చయ్యారావు కాంగ్రెసు సంస్థకు చేసిన అపూర్వసేవను వివరించారు. చివరకు స్వర్గీయ అచ్చయ్యారావు లక్షణిక మరణానికి, తమ గాఢసంతాపాన్ని తెలియచేస్తూ తీర్మానించారు. తాలూకా కాంగ్రెసుకమిటీ కార్యదర్శి శ్రీ దిట్టకవి వెంకటరామయ్య వందనసమర్పణచేశారు. ఈ సంతాపసభకు తాలూకాలన్నిప్రాంతాలనుంచివేలాది ప్రజలు హాజరై స్వర్గీయ అచ్చయ్యారావుగారిపట్ల తమకుగల గాఢభక్తి ప్రపత్తులను వ్యక్తిపరిచారు. (స్వ.వి.)

సూజివీడు పట్టణ జనసంఘం

సూజివీడు అక్టోబరు 15: సూజివీడు పట్టణజనసంఘ సభ్యులు తూర్పు కృష్ణాజిల్లా కార్యదర్శి శ్రీ కొట్రగడ్డ సాంచారయ్య అధ్యక్షతన సమావేశమైనారింది సభ్యులలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు : గుడిపాటి గంగరాజు, ఉపాధ్యక్షులు : పప్పులేటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి, బాణీ చలపరావు, సహాయకార్యదర్శి: డాక్టరీ శ్రీ క్రోసూరు శోభనాచలం, కోశాధికారి మున్నలూరి వెంకటతాయ్య. సభ్యులు ఏడుగురు.

గుడివాడ లారీ యజమానులు

గుడివాడ, అక్టోబర్ 14 : గుడివాడ లారీ యజమానులు పానికి యస్. ఎల్. ఎ. అదుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షతన సమావేశమైనారు ఈసభకు బియుట్జ్ సెల్ అందుకంటనీ మేనేజరు శ్రీ ఆర్. పార్థసారథి కూడా హాజరైనారు కార్యదర్శి తదితర సభ్యులు పైర్లకు తదితర సామానులకు ధరలు విపరీతంగా పెరిగివుండువల్ల లారీసర్వీసు నడపటం ఎంతకష్టంగా వుందో వివరించారు. (స్వ. వి.)

తూర్పు గోదావరిజిల్లా ఎలుకల సంఘం

రాజమండ్రి, అక్టోబరు 15: ఈసంఘానికి ఈక్రింది వారితో కార్యనిర్వాహక వర్గం ఎన్నికైంది. గాడాగనిరాజు (అధ్యక్షుడు) గాడా సూర్యనారాయణ (కార్యదర్శి), ఎలుబుడి తాతయ్య (సహాయకార్యదర్శి, పొలపర్తి నాగన్న (కోశాధికారి) సర్వశ్రీ ఎలుబుడి పల్లయ్య, అవలదాసు చిన్నయ్య, మాసుపాటి వెంకన్న, సింగం సుబ్బారావు, ఎగుగొండల వెంకయ్య, సమతము పెద సుబ్బయ్య, గాడా అబ్బులు, గాడా వీరాస్వామి, అట్టంకి వెంకన్న, మాసుపాటి రామస్వామి, గాడా పెద సూరయ్య (అర్గసైజరు) సభ్యులు.

(స్వ. వి.)

సహకార సేద్యము

అధికోత్పత్తి సాధనమని శ్రీ చవన్ సమర్థన

బొంగాబాద్, అక్టోబరు 15: అధిక వ్యవసాయోత్పత్తి సాధనకు సహకార సేద్యపద్ధతి సహాయపడుతుంది. అని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు సమర్థించారు.

బొంబాయి రాష్ట్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ చవన్ ఇలా చెప్పారు.

"సహకార వ్యవసాయంక్రింద విశాల వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేసేందుకు వీలౌతుంది. సహకారసేద్యంపైచేస్తే వ్యాప్తంగా నీటిమళ్ళజరగడముమార్పు దాయకము. ఆర్థికవ్యవస్థదృష్ట్యానే కాకుండా సాంఘిక దృష్ట్యాకూడా సహకార సేద్యము విప్లవాత్మకమని పై విమర్శ నూచించింది.

ఒక్కరి స్వాధీనంలో ఎక్కువ భూమివుంటే ఆ పొలము సక్రమంగా సాగు చేయబడదు. అంతే కాకుండా జమీందారీ విధానానికి కూడా దారి తీసింది. ఇక భూమి చాలా కొద్దిగా వుంటే వ్యవసాయం లాభదాయకంగా ఉ

భారత్‌కు భారీ యంత్ర సామాగ్రి

పోలెండ్‌తో వ్యాపారం అభివృద్ధికి ఒప్పందం

వార్సా, అక్టోబర్ 15: పోలెండ్ భారతదేశాలు నిన్న చేసుకున్న ఒకఒడంబడిక ప్రకారం రెండుదేశాలమధ్య వ్యాపారం మూటికి ఇరవై వంతులు పెరుగుతుంది.

పోలెండు భారతదేశానికి భారీ యంత్రాలు, యంత్రపరికరాలు, కాగితం రైలుపట్టాలు వగైరాపంపి, వాటికి బదులుగా వార, ముడిఖనిజాలు, ముడి ఇత్తడి తెప్పించుకొంటుంది.

చకస్లవేకియానుంచి మగ్గాల కొనుగోలు

ప్రాగ్, అక్టోబర్ 15: చకస్లవేకియా విదేశీ వ్యాపారసంస్థ భారతదేశానికి చెయ్యిమగ్గాలుసప్లయిచేయటానికి లేఖం ఒప్పుకొన్నది. మరో 1500 మగ్గాల సప్లయి విషయంలో లేఖాలు జరుగుతున్నాయి.

అమెరికానుండి గోధుమ కొనుగోలు

పి. యల్. 480 సవరిస్తూ కొత్త సదుపాయం

వాషింగ్టన్, అక్టోబర్ 12: భారతదేశం అదనంగా 7500 మెట్రిక్ టన్నుల గోధుమలు ఖరీదు చేసుకుని అమెరికా వ్యవసాయశాఖ నిన్న అనుమతించింది.

ఈ గోధుమల విలువ 460704 డాలర్లు. ఈ మొత్తాన్ని భారతదేశం రూపాయలలో చెల్లిస్తుంది.

పి. యల్. 480 కార్యక్రమంక్రింది కేటాయించిన కోటాలో వినియోగించబడిన దానికి భారత్ అదనంగా గోధుమలు ఖరీదు చేస్తున్నదని అమెరికా వ్యవసాయశాఖ తెల్పినది. అమెరికా పి. యల్. 480 ని సవరించింది. ఇందువల్ల 28,804,649 డాలర్లు విలువచేసే 888500 మెట్రిక్ టన్నుల గోధుమలు కాని, గోధుమ పిండికాని భారత్ ఖరీదు చేయవచ్చు.

ఆఫ్ఘన్‌నుండి దిగుమతులు

ప్రభుత్వ నిశ్చయము

న్యూఢిల్లీ, అక్టోబర్ 15: 1961 జూలైవరకు ఆఫ్ఘనిస్తాన్ నుండి పండ్లు, ఇంగువ, జీలకర్ర మూలికల దిగుమతిని శాశ్వతికంగా అనుమతించేందుకు భారతప్రభుత్వం నిశ్చయించింది.

ఉభయదేశాల మధ్య ఇటీవల కుదిరిన వ్యాపార ఒడంబడిక ప్రకారం ఈదర్శ తీసుకోబడినదని అధికార ప్రకటన పేర్కొన్నది.

ఆసియాఫ్రికా ఆర్థిక మండలి సమావేశం

కైరో, అక్టోబర్ 16: ఆసియా ఆఫ్రికాల ఆర్థిక సంస్థమండలి చతుర్థ సమావేశం 1961 జనవరిలో సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో జరుగుతుందని నేడొక ప్రకటన జరిగింది.

మొబుటూ ఇష్టారాజ్యం: షోంబేమట్టుకు

కటాంగా రాజధానీ నగరంలో ఉభయ నాయకుల సమాలోచనలు

ఎలిజబెత్ విల్లే, అక్టోబరు 16 — కాంగో సేనాపతి కర్నల్ మొబూటూ ఇవ్వాళ అకస్మాత్తుగా ఇక్కడికివచ్చి, కటంగా అధ్యక్షుడు శ్రీ మోయిసీ షోంబేతో సమాలోచనలు జరిపారు.

పిమ్మట ఉభయులూ పరస్పరం ప్రకటించుకొన్నారు.

కొన్నిరోజుల క్రితం మొబూటూ పంపిన కొందరు రాయబారులను షోంబే వూళ్లోకి కూడా రానీయకుండా, విమానాశ్రయంనుంచే వారు వేరొకచోటికి వెళ్ళిపోయేటట్లు చేసినసంగతి తెలిసిందే.

ఇవ్వాళ షోంబేఇంట్లో చాలాసేపు జరిగిన ఈ సమావేశానంతరం శ్రీ మొబూటూ ఇట్లా అన్నారు. ఈ సమాలోచనలు నాకు చాలాతృప్తి కలిగించాయి. ఈ దేశంలో కమ్యూనిస్టుల ఏలుబడి ఏర్పడటం షోంబేకి ఇష్టం లేదు. మాకూఅంతే.

ఇంతకుమించి శ్రీ మొబూటూ ప్రతి కలవారికి ఏమీ చెప్పలేదు. కొనివిస్తృతి ప్రాతినిధ్యంతో తాముఏర్పరచ సంకల్పించిన కేంద్ర మంత్రివర్గంలో చేరవలసిందిగా శ్రీ షోంబేను కోరటానికే ఆయన ఇక్కడికి వచ్చారని వదంతులు వ్యాపించాయి.

కాంగో కల్లోల పరిస్థితానికి పదునురు పెద్దల సమావేశం జరిగేటట్టయితే దానికి శ్రీ షోంబే వస్తారా అన్న ప్రశ్నకు కూడా శ్రీ మొబూటూ సమాధానం చెప్పలేదు.

మొబూటూకు మద్దతు

శ్రీ షోంబే మట్టుకు, అటువంటి సమావేశం జరిగే సమయం వచ్చినప్పుడు ఆ విషయమై మాట్లాడతాము అన్నారు. ముందు వంటనే దేశంలో పరిపాలన సక్రమంగా సాగేటట్లు చేయాలనీ, ప్రస్తుత కర్తవ్యం కర్నల్ మొబూటూను ఆయన ఇష్టప్రకారం వ్యవహరించనివ్వటమేనని ఆయన అన్నారు.

"మొబూటూ ఏర్పరచిన పరిపాలనా మండలిలోని వారు అనుభవంలేని యువకులు. అయినా వారిని విశ్వసించవచ్చు. ఈ ఏర్పాటు డిసెంబరు ఆఖరు వరకూ మాత్రమే వుంటుందనీ, ఈలోగా ఇతర రాజకీయవాదులను అందరినీ ఏమీ చేయలేని స్థితిలో పెట్టాలనీ ఆయన లక్ష్యంగా పెట్టుకొన్నారు. ఈ అరాజకం, గందరగోళం నుంచి దేశం బయటపడేందుకు ఈ కార్యక్రమాన్ని సాగనివ్వాలి. ఆయన పెట్టిన గడువు అనంతరం రాజకీయ సమస్యల పరిష్కారం గురించీ, దేశ భవిష్యద్రాజకీయ వ్యవస్థనుగురించీ ఆలోచించవచ్చు." అని శ్రీ షోంబే అన్నారు.

బలూబాలతో పోరులో బెల్జియం ఉద్యోగి మృతి

షోంబే ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్న బలూబాలకూ పోలీసులకూ నిన్న జరిగిన ఒక పోరాటంలో ఒక బెల్జియం లెఫ్టినెంట్ హతుడయ్యాడు. ఈతడు కటాంగా పోలీసు బలగంలో వుద్యోగిగా వుంటున్నాడు. మరి 11 మంది పోలీసులు గాయపడ్డారు. వీరిలో కూడా ముగ్గురు బెల్జియన్లు వున్నారు. అందులో ఒకడు మేజరుట. ఆతనికి మోపైనగాయాలు అయాయనీ, అపాయస్థితిలో వున్నాడనీ తెలిసింది. ఈ 11 మందినీ ఎలిజబెత్ విల్లే ఆస్పత్రికి తీసుకువచ్చారు.

బలూబాల మీదికి మరిన్ని పోలీసు బలగాలను పురికొల్పారు.

శాంతిస్థాపనకు సమితి సహాయం

ఈ అలజడులు జరుగుతున్న ఉత్తర కటంగాలో శాంతిస్థాపనకు సమితి శ్రీ షోంబే బలగాలకు తోడ్పడబోతున్నదని అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

ఈ విషయంలో సమితి ప్రతినిధులకూ, కటంగా అధికారులకూ ఒక ఒప్పందం కుదిరిందనీ, అది రేపు ప్రకటించబడుతుందనీ తెలిసింది.

సమితి ప్రత్యేకప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్ కటంగాలో సైనిక సలహాదారైన జనరల్ ఇంద్రజిత్ రిఖ్యే నిన్న ఇక్కడికి వచ్చి, ఈ ఒప్పందం కుదుర్చుకొని ఈ రాత్రి మళ్ళీ లియోపాల్డ్‌విల్లకు వెళ్లారు.

కాంగో రాజధానిలో దౌర్జన్యాలు

ఉపాధ్యక్షునిపై అత్యాచారానికి సమితి విచారప్రకటన

లియోపాల్డ్‌విల్లే, అక్టోబరు 16: సేనాపతి మొబూటూ నియమించిన విద్యార్థి పరిపాలనా మండలి ఉపాధ్యక్షుడు శ్రీ ఆల్బర్ట్ ఎన్‌డీలీపై నిన్న జరిగిన ఘాతుకానికి సమితి ఇవ్వాళ తన గాఢ విచారాన్ని వెల్లడించింది.

శ్రీ ఎన్‌డీలీ నిన్న ఒక హోటల్‌లో నుంచి బయటికి వచ్చేసరికి ప్రధాని లుముంబా అనుచరులని చెప్పబడేవారు కొందరు ఆయనను కత్తులతో గాయపరిచారు. ఎత్తుకు పోవటానికి కూడా ప్రయత్నించారుకాని సమితి సైనికుడు ఒకడువచ్చి తుపాకిమాపి చెదిరించేసరికి పారిపోయారు.

ఈ సంఘటన, రాజధానిలో శాంతి భద్రతలు చెడటానికి నిదర్శనంకాదని సమితి ప్రతినిధి ఒకరు అన్నారు.

శ్రీ ఎన్‌డీలీకి తలమీదా, ముఖంమీదా గాయాలయాయి. ఆయన వారం పదిరోజులు ఆస్పత్రిలో చికిత్స పొందవలసి వుంటుందని తెలిసింది.

శ్రీ లుముంబా అనుచరులు సమితి కార్యాలయంముందు జరిపిన ప్రదర్శనాన్ని పోలీసులు చెదరగొట్టినందుకు ప్రతీకారంగా వారు శ్రీ ఎన్‌డీలీమీద ఈ దౌర్జన్యం జరిపారని అంటున్నారు. ఇవ్వాళ వారు పట్టపగలు ఎడిబజారులో మరి ముగ్గురిని పట్టుకొని ఎత్తుకుపోయారు. వీరిలో ఒకరు మరొక రాజకీయ ముఖాకు చెందినవారనీ, ఇద్దరు నిన్న శ్రీ ఎన్‌డీలీ వెంట వున్న విద్యార్థి పరిపాలనా మండలి ఆర్థిక సలహాదారులనీ తెలిసింది.

లుముంబా పక్షులపై సైనికుల దౌర్జన్యం

ఇందుకు ప్రతీకారంగా శ్రీ మొబూటూ సైనికులు ఇవ్వాళ ఆఫ్రికమ నివసించే ప్రాంతంమీదికి వెళ్ళిపడి శ్రీ లుముంబా పక్షస్థులని అనుమానమున్న వారినందరినీ విచక్షణలేకుండా చావగొట్టారు.

శ్రీ లుముంబాను పరిచేవారిలోఒక ప్రముఖుడు నిన్నరాత్రి భార్యతోసహా పెద్దబజారులో ఏవో సరుకులు కొనుక్కొంటుంటే సైనికులుఆయననుకూడా క్రూరంగా కొట్టారు.

ఒక హోటల్‌లో పనిచేస్తున్న కాంగోలీ గుమాస్తాలనూ, కార్మికులనూ తన్ని అరెస్టుచేశారు. కాని దరిమిలాను వారిలో చాలామంది అన్యాయుడు కసపూబూ పక్షస్థులని తేలటంతో వారిని విడిచిపెట్టారు.

రాజకీయ జీవితం పునః ప్రారంభం

సమితి కాంగోసేనను ఏమీ చేయలేని స్థితిలో పెట్టటంతో రాజధానిలో రాజకీయ జీవితం మళ్ళీ క్రమంగా తలఎత్తుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. వివిధ రాజకీయ పార్టీలు పార్లమెంటు ప్రతినిధుల మద్దతుకోసం, వారికి ఏవేవో వాగ్దానాలు చేస్తున్నాయి.

సైనికులకు ఇవ్వాళ జీతాలరోజు. కానీ వారు అవిధేయ ప్రవర్తన విరమించి అదుపు ఆజ్ఞలకు లోబడేతప్ప జీతాలు ఇచ్చేది లేదని సమితి తెలియచేసింది. దీనితో కాంగో సైన్యం పరిస్థితి మరింత గుర్వలమైపోయింది.

కొలంబో, అక్టోబరు 12: విషం కలిసిన పాలు త్రాగిన ఫలితంగా, ట్రింకోమలి సమీప గ్రామంలో 7 గురు గల కుటుంబం యావత్తు మరణించారు.

కటాంగాపోలీసులకు ఎక్కువస్వాతంత్ర్యం

షోంబేతో బ్రిగేడియర్ రిఖ్యే సమాలోచనలు

ఎలిజబెత్ విల్లే, అక్టోబరు 16: కాంగాలో సమితి ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్ సైనిక సలహాదారు బ్రిగేడియర్ రిఖ్యే లియోపాల్డ్ విల్లే నుంచి ఇక్కడికివచ్చి కటాంగా ప్రధాని శ్రీ షోంబేను కలుసుకున్నారు.

కటాంగాలో సమితి చర్యలపైజరిగిన విమర్శకు సమాధానంగా బ్రిగేడియర్ రిఖ్యే, ప్రధాన మంత్రికి ఒక ప్రతిపాదన అందజేస్తారని తెలుస్తున్నది.

బలుబాలేతరుల తిరుగుబాటు మూలంగా అనేక చిక్కులను ఎదుర్కొంటున్న ఉత్తర కటాంగాలో శాంతిభద్రతలను కాపాడటానికి ఇంకా ఎక్కువ పూనికతో పనిచేయాలని సమితి ఉద్దేశిస్తున్నది.

ఈ అలజడి ప్రాంతంలోని కొన్ని కొన్ని ప్రదేశాలలో కటాంగా పోలీసులకు మరికొంత స్వాతంత్ర్యాన్ని అనుమతించటానికి కూడా సమితి అంగీకరించవచ్చునని భావిస్తున్నారు.

ఇదిలా ఉండగా అవతల ఉత్తర కటాంగాలో ప్రశాంతంగానే ఉన్నట్లు అధికారులు ప్రకటించారు.

కైరో, అక్టోబర్ 16: ఇరాన్ అభివృద్ధికి ఆర్థిక సహాయం చేయటానికి అమెరికా అంగీకరించిందని ఇవ్వాళ ఒక ప్రకటన చేశారు.



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad. Phone: Madras 2544 & 21747 Hyderabad: 5703